నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం డిసెంబర్ 29, 2024
www.navatelangana.com





ఆధ్యాత్మిక చింతనతోనే శాంతియుత సమాజం

● ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

ఆధ్యాత్మిక చింతనతోనే శాంతియుత సమాజం.. ఆలయాలు మనిషికి నైతిక శక్తినిచ్చే కేంద్రాలు.. సమాజ రక్షణకు మార్గం, మానసిక ప్రవర్తనలో మార్పు తెచ్చే నిలయాలు దేవాలయాలే అని ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలోని స్వయంభు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ పటిష్ట భద్రతకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు అందించేందుకు విచ్చేయగా మహిళలు కోలాట ఆటపాటలతో, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మైలారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయా ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషిలో మానసిక ప్రవర్తనలో మార్పు తెచ్చేవి ఆలయాలని ఉద్ఘాటించారు. కేవలం తీర్థ ప్రసాదాలు ఇచ్చే కేంద్రాలుగా ఆలయాలను చూస్తున్నారని, ప్రతి వ్యక్తి భక్తి భావంతో ఆలయాలను సందర్శించుకుంటే మనశాంతి అందుతుందన్నారు. ఘన చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. సుధీర్ రెడ్డి బౌలింగ్ వేయగా శ్రీనివాస్ రెడ్డి బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని హితబోధ చేశారు. శాంతియుత వాతావరణంలో టోర్నమెంట్‌ను నిర్వహించాలని మేనేజ్‌మెంట్ టీంకు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగుకుమార్ గౌడ్, మాజీ రైతు బంధ్ అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్‌రెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్‌రెడ్డి, పెరటి యాదవరెడ్డి, ఐరెడ్డి వెంకన్న, ముదిరాజ్ సంఘం పెద్దలు పెద్ద మనిషి బోయిని కొమురయ్య, సర్పంచ్ బోయిని కుమార్, ఉపసర్పంచ్ ఈర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని చిన్నకుమార్, మాజీ ఉపసర్పంచ్ బాధ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో రెండు రోజులుగా పులి కలకలం..

భయాందోళనలో రైతులు, కూలీలు.

గ్రామాలలో దండోరా వేయించిన పోలీసులు.

అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఆర్‌వో రవికిరణ్ సూచన



నవతెలంగాణ-నల్లబెల్లి.

నల్లబెల్లి మండలంలో పులుల సంచారం రెండు రోజులుగా కలకలం రేపుతుంది. కొండాపురానికి చెందిన మేకల కాపరి అడవికి మేకలను తీసుకెళ్లి మేపుతుండగా మేకలు భయపడి పరుగులు తీయగా కుక్కలు అరుస్తూ పరిగెత్తడంతో ఏం జరిగిందని చూడగా పెద్దపులి అడవి జంతువును తినడాన్ని చూసి భయాందోళనకు గురయ్యారని తెలిపారు. పెద్దపులి సంచారం జరుగుతుందని తెలుసుకున్న పోలీసులు, అటవీశాఖ సిబ్బంది గ్రామాలలో పెద్దపులుల పాదముద్రలను సేకరించారు. శనివారం మండలంలోని ఓల్లేనరసయ్యపల్లి గ్రామంలో వ్యవసాయ రైతుకు కనిపించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాలలోని వ్యవసాయ పొలాలలో పులి పాదముద్రలు అటవీశాఖ అధికారులు గుర్తించారు. మండలంలోని పలు గ్రామాలలో పెద్దపులి సంచరించినట్లు పాదముద్రల ఆనవాళ్లు కనబడడంతో వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, కూలీలు పొలాల్లో ఎటువైపు నుండి పులులు వస్తాయో అని భయాందోళనలకు గురై పనులకు వెళ్లడం మానేస్తున్నారు. గ్రామాలలో దండోరా వేయించి పులి సంచారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ శాఖ వారు తెలియజేశారు. మండలంలో తిరుగుతున్నది పెద్దపులి సంచారమే ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా వెళ్లకూడదని, రాత్రిపూట ప్రజలు బయట తిరగొద్దని, పశువులను, పెంపుడు జంతువులను జాగ్రత్తగా కట్టి వేయాలని, పెద్దపులి రాత్రిపూట మాత్రమే ఎక్కువ సంచారం చేస్తుందని ఎఫ్ఆర్‌వో రవికిరణ్ అన్నారు. అడవి జంతువులకు హాని చేయకూడదని అవి కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు, పోలీసులకు తెలియజేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-కాశిబుగ్గ




బడుగు బలహీన వర్గాల ప్రజల ఇంటి నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు, నాయకులు శనివారం సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లకొండ హరి కుమార్ మాట్లాడుతూ శనివారం 19వ డివిజన్ వివేకానంద కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులైన వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివేకానంద కాలనీలో ఇల్లు లేని, ఇల్లు ఉన్న నివాస యోగ్యంగా లేని పురాతన ఇండ్లను పరిశీలించి ప్రజల నుండి తగిన వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రశాంత్, సాయిసృజన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజి..!

కోనాపురంలో అధికారుల నిర్లక్ష్యం....

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని కోనాపురం గ్రామంలో గ్రామ పంచాయితీ సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజి అయి మంచి నీరు కలుషితమవుతుంది. మిషన్ భగీరథ ట్యాంక్ నుండి పైపుల ద్వారా ఇంటింటికి మంచినీరు అందించే పైపు లైన్ గత కొన్ని నెలలుగా లీకేజి అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని కోనాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రహదారిపై నీళ్ల నిలిచి బురదమయంగా వుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయిన ప్రాంతంలో రహదారి సైతం దెబ్బతింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఏసీపీ అంబటి నరసయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట:



వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో రికార్డులను, సిబ్బంది కిట్‌ను ను వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య పరిశీలించారు. శనివారం వార్షిక తనిఖీలలో భాగంగా ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి తగు సూచనలు చేస్తూ నూతనంగా విధుల్లో హాజరైన కానిస్టేబుళ్లకు ప్రజాసేవ చేయడానికి ముందు ఉండాలంటూ పలు సూచనలు ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్సై చందర్, రాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పెరిగిన చోరీలు.. డ్రగ్స్ కేసులు..

మహిళలపై తగ్గిన నేరాలు
మిస్సింగ్ కేసుల మాటేంటీ..?



నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత ఏడాదితో పోల్చితే 2024లో నేరాల సంఖ్య తగ్గింది. అయితే ఆర్థిక నేరాలు మాత్రం పెరిగాయి. మోసాలు, ఇతర నేరాలు పెరిగాయి. సొత్తు చోరీలు పెరిగాయి. శనివారం మధ్యాహ్నం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ ఏడాదికి సంబంధించిన నేరాల వివరాలను విడుదల చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 2023లో 14,731 కేసులు నమోదు కాగా ఈఏడాది 14,406 కేసులు (3.2 శాతం తగ్గుదల) నమోదయ్యాయి.

పెరిగిన చోరీలు..

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో దొంగతనాలు పెరిగాయి. గత ఏడాది అన్ని రకాల 927 కేసులు నమోదు కాగా ఈఏడాది 948 కేసులు నమోదయ్యాయి. 2.23 శాతం కేసులు పెరిగాయి. ఈకేసులకు సంబంధించి గత ఏడాది రూ.9.9 కోట్ల సొమ్ము చోరీలకు గురైతే ఈ ఏడాది రూ.24.68 కోట్ల సొమ్ము చోరీలకు గురైంది. గత ఏడాది చోరీ సొత్తులో రూ.4.19 కోట్ల సొత్తును రికవరీ చేశారు. ఈ ఏడాది రూ.7.18 కోట్ల సొత్తును రికవరీ చేశారు. రికవరీ గత ఏడాది 42.13 శాతం వుంటే, ఈ ఏడాది 29.10 శాతం మాత్రమే వుంది.

మిస్సింగ్ కేసులు పెరిగాయా..?

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఈఏడాది మొత్తంగా 1,270 మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఎన్ని మిస్సింగ్ కేసులు నమోదయ్యాయో వివరాలు నమోదు చేయకపోవడం గమనార్హం. పోలీస్ కమిషనర్ విడుదల చేసిన నివేదికలో గత ఏడాది మిస్సింగ్ కేసుల వివరాలు తెలపకపోవడంతో మిస్సింగ్ కేసులు ఈఏడాది గణనీయంగా పెరిగాయన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈఏడాది 42 మంది బాలురు మిస్ అయితే ఇందులో 39 మంది ఆచూకి కనుగొని అప్పగించారు. మరో ముగ్గురి ఆచూకీ విషయంలో దర్యాప్తు కొనసాగుతుంది. 157 మంది బాలికల మిస్సింగ్ కేసుల్లో 144 మంది ఆచూకీ కనుగొన్నారు. మరో 13 మంది ఆచూకీ విషయంలో దర్యాప్తు కొనసాగుతుంది. 724 మహిళల మిస్సింగ్ విషయంలో 663 మందిని ఆచూకీ తెలుసుకోగా, మరో 61 మంది ఆచూకీ లభించలేదు. 347 మంది పురుషుల మిస్సింగ్‌కు సంబంధించి 282 మందిని కనుగొన్నారు. మరో 65 మంది ఆచూకీ లభించలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాయపర్తి బ్యాంకు చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్..

రాయపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లాకర్స్ పగులకొట్టి చోరీకి పాల్పడిన కేసులో ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఇద్దరు ఉత్తర్‌ప్రదేశ్, మరొకరు మహారాష్ట్రకు చెందిన వారు. మిగతా నిందితుల ఆచూకీ కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఈకేసులో రూ.1.80 కోట్ల విలువ చేసే 2.520 కిలోల బంగారం, రూ.10 వేల 500 నగదు, 4 మొబైల్ ఫోన్లు, బ్రేజా కార్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పెరిగిన చీటింగ్ కేసులు..

గత ఏడాదితో పోలిస్తే ఈఏడాది చీటింగ్, న్యూసెన్స్ కేసులు పెరిగాయి. 2023లో 5,569 కేసులు నమోదైతే, ఈఏడాది 5,857 కేసులు నమోదయ్యాయి. 288 కేసులు అదనంగా పెరిగాయి. 1.44 శాతం కేసులు పెరగడం గమనార్హం.

పెరిగిన డ్రగ్స్ కేసులు

గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది డ్రగ్స్ కేసులు పెరిగాయి. గత ఏడాది 75 కేసులు నమోదైతే, ఈ ఏడాది 147 కేసులు నమోదయ్యాయి. ఇందులో గత ఏడాది 171 మందిని, ఈఏడాది 321 మందిని అరెస్ట్ చేశారు. గత ఏడాది రూ.3.39 కోట్లను, ఈ ఏడాది రూ.2.63 కోట్లను సీజ్ చేశారు.

పెరిగిన గుట్కా కేసులు..

గత ఏడాది ఒక్క గుట్కా కేసును కూడా నమోదు చేయని పోలీసులు ఈఏడాది 335 కేసులను నమోదు చేశారు. ఇందులో 340 మందిని అరెస్ట్ చేసి రూ.1.44 కోట్ల విలువైన గుట్కాలను సీజ్ చేశారు. గేమింగ్ కేసులు సైతం పెరిగాయి. గత ఏడాది 146 కేసులు నమోదైతే, ఈఏడాది 965 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది రూ.50.63 లక్షలు రికవరీ చేస్తే ఈఏడాది రూ.37.86 లక్షలు రికవరీ చేశారు. పీడీఎస్ బియ్యానికి సంబంధించి గత ఏడాది ఒక్క కేసు నమోదు కాలేదు. ఈఏడాది 101 కేసులు నమోదయ్యాయి. ఇందులో 151 మందిని అరెస్ట్ చేసి రూ.1.56 కోట్ల విలువైన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్ మొత్తం మీద టాస్క్‌ఫోర్స్ విభాగం గత ఏడాది 302 కేసులను నమోదు చేసి 844 మందిని అరెస్ట్ చేసి రూ.8.68 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోగా, ఈఏడాది 590 కేసులను నమోదు చేసి 1,145 మందిని అరెస్ట్ చేసి రూ.10.77 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

పెరిగిన గంజా కేసులు

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత ఏడాది 34 గంజా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 58 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది 93 మందిని అరెస్ట్ చేయగా, ఈఏడాది 139 మందిని అరెస్ట్ చేశారు. గత ఏడాది రూ.2.60 కోట్లను, ఈఏడాది రూ.2.02 కోట్ల విలువైన గంజాను స్వాధీనం చేసుకున్నారు.

తగ్గిన హత్యలు

గత ఏడాది పోలీస్ కమిషనరేట్ పరిధిలో 48 హత్య కేసులు నమోదైతే, ఈఏడాది 40 కేసులు నమోదయ్యాయి. 8 కేసులు తగ్గాయి. హత్యాయత్నం కేసులు గత ఏడాది 129 నమోదు కాగా, ఈఏడాది 107 నమోదయ్యాయి. 22 కేసులు తగ్గాయి. హింసకు సంబంధించిన కేసులు గత ఏడాది 1,573 కేసులు నమోదైతే, ఈఏడాది 1,600 కేసులు నమోదయ్యాయి. 27 కేసులు పెరిగాయి. అల్లర్ల కేసులు సైతం తగ్గాయి. గత ఏడాది 77 కేసులు నమోదైతే, ఈఏడాది 56 కేసులు నమోదయ్యాయి. కిడ్నాపింగ్ కేసులు సైతం తగ్గాయి. గత ఏడాది 188 కిడ్నాప్ కేసులు నమోదు కాగా, ఈఏడాది 174 కేసులు నమోదయ్యాయి.

తగ్గిన రోడ్డు ప్రమాదాలు

గత ఏడాదితో పోల్చితే ఈఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. గత ఏడాది 1,558 రోడ్డు ప్రమాదాలు జరిగితే ఈ ఏడాది 1,434 జరిగాయి.

తగ్గిన మహిళలపై నేరాలు

మహిళలపై జరిగిన నేరాలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది మహిళలపై జరిగిన నేరాలు 1,269 కేసులు నమోదైతే, ఈఏడాది 1,141 కేసులు మాత్రమే నమోదయ్యాయి. 11 శాతం నేరాలు తగ్గాయి. గత ఏడాది మహిళా వేధింపు కేసులు 658 నమోదైతే, ఈఏడాది 624 కేసులు నమోదయ్యాయి. అత్యాచారాలు 189 గత ఏడాది నమోదు కాగా, ఈఏడాది 143 కేసులు నమోదయ్యాయి. వరకట్న చావులు గత ఏడాది 20 కేసులు నమోదు కాగా ఈఏడాది 10 కేసులు నమోదు కావడం గమనార్హం. లైంగిక దాడులకు సంబంధించిన కేసులు గత ఏడాది 402 కేసులు నమోదు కాగా, ఈఏడాది 364 కేసులు నమోదయ్యాయి. షీ' టీమ్స్ వద్ద నమోదైన కేసుల విషయంలో గత ఏడాది 2,180 కేసులు నమోదైతే, ఈఏడాది 1,979 కేసులు నమోదయ్యాయి.

రోడ్డు ప్రమాదాలు..

ఈఏడాది రోడ్డు ప్రమాదాలు 1,395 జరిగితే, గత ఏడాది 1,398 జరిగాయి. ఈ సంఘటనల్లో గత ఏడాది 499 మంది మరణిస్తే, ఈఏడాది 439 మంది మరణించారు. గత ఏడాది 1,398 మంది గాయపడగా, ఈఏడాది 1,395 మంది గాయపడ్డారు.

సైబర్ క్రైమ్‌లో గందరగోళం..

ఈఏడాది సైబర్ క్రైమ్ కేసులు తగ్గినా కేసులను పరిశోధించడంలో వెనుకంజ కనిపిస్తుంది. ఈఏడాది జాతీయస్థాయిలో 150 కేసుల్లో నిందితులుగా వుండి రూ.15 కోట్లను లూటీ చేసిన ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్ట్ చేయడం వరంగల్ పోలీసు కమిషనరేట్ విశేషం. గత ఏడాది 1,091 కేసులు నమోదైతే, ఇందులో 217 కేసులను ఆచూకీ తీయగలిగారు. ఈఏడాది 771 కేసులు నమోదైతే కేవలం 114 కేసులను మాత్రమే ఆచూకి తీయగలిగారు. గత ఏడాది రూ.18.71 కోట్ల సొత్తును సైబర్ నేరాల్లో నష్టపోతే, ఇందులో రూ.1.20 కోట్లను మాత్రమే రికవరీ చేశారు. ఈఏడాది రూ.24.70 కోట్లలో కేవలం రూ.1.29 కోట్లను మాత్రమే రికవరీ చేశారంటే ఈకేసుల్లో వరంగల్ పోలీసు కమిషనరేట్ ఎంత వెనుకంజలో వుందో అర్థం చేసుకోవచ్చు.

పెరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ఈఏడాది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెరిగాయి. గత ఏడాది 15,386 కేసులు నమోదైతే, ఈఏడాది 20,338 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది రూ.1.80 కోట్లు జరిమానా విధిస్తే, ఈఏడాది రూ.1.82 కోట్ల జరిమానా విధించడం జరిగింది. గత ఏడాది ఈ కేసుల్లో 509 మందికి జైలు శిక్ష పడగా, ఈఏడాది 96 మందికి జైలు శిక్ష పడింది.

నేరాలు తగ్గుముఖం



కమిషనరేట్ పరిధిలో గత ఏడాదితో పోల్చితే నేరాలు తగ్గాయి. ఈఏడాది ట్రాఫిక్, మహిళలపై జరిగే నేరాలపై దృష్టి కేంద్రీకరించాం. ఫలితంగా ఆయా విభాగాల్లో కేసులు తగ్గాయి. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం. పోలీస్ సిబ్బంది కోసం మూడు మెడికల్ క్యాంపులను నిర్వహించాం. ఆంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. 800 మంది పోలీసు కానిస్టేబుళ్ల నియామకం జరిగింది. వారందరికీ ప్రజలతో ఎలా మసులుకోవాలో రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. రాయపర్తి బ్యాంకు చోరీని ఛేదించి ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగింది. మరికొంత మంది నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఈఏడాది టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసులు చాలా బాగా పనిచేశారు.

పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

దిగుబడుల విక్రయాలపై మెళకువలు పాటిస్తే లాభసాటి..

● అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ -నర్సంపేట



రైతులు పండించిన పంటపై మెళకువలు పాటిస్తే ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి ధరతో లాభసాటిగా వుంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం మండలంలోని మాధన్నపేట గ్రామ పరిధిలో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన రైతు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి, పంట పండించిన రైతన్నలు, కోతల సమయంలో కూడా తప్పనిసరిగా కొన్ని మెళకువలు పాటించాలని, లేనిచో తాలు అధికంగా వచ్చి, నిల్వలో అఫ్లోటాక్సిన్స్ వల్ల నాణ్యత దెబ్బతినే ప్రమాదం వుందని. ఈ సమస్యలను అధిగమించి, నాణ్యమైన దిగుబడులు, అధిక ధర పొందాలంటే కోతలు, అనంతరం కాయలు ఆరబెట్టే సమయంలో కూడా శాస్త్రీయ విధానాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంట కోత తరువాత ఎండలో ఆరబెట్టి నాన తాప రవాణా ప్రకారం కాల పరిమాణం రంగు ఆధారంగా గ్రేటింగ్ చేసుకొని వేర్వేరుగా మార్కెట్లకు తీసుకెళ్లడం ద్వారా అధిక ధరలు పొందే అవకాశం ఉంటుందని, రైతులు వాడే క్రిమిసంహారక మందుల విషయంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించడం ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి ప్రమాణాలు గల మిరప వంటను పండించవచ్చుని, ఉద్యాన శాఖ అధికారులు ఈఉద్యాన పంటలు సాగు చేయు రైతులకు ఎప్పటికపుడు సూచనలు, సలహాలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని లేదా యూట్యూబ్‌ల ద్వారా గాని నేరుగా రైతులు మొబైల్‌కి పంపించాలన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , ఉద్యానవన శాస్త్రవేత్తలు నాగరాజు, వీరన్నలు పాల్గొని మిరప పంటలో పీడల నివారణ చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. తదుపరి క్షేత్రస్థాయిలో అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ మిర్చి పంటను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమాదేవి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ ఆధికారి సురేఖ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలి

● కేయూ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం కష్ణ

● ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సెమినార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ చేయాలని కేయూ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం కృష్ణ అన్నారు. శనివారం శివనగర్ ఏసీరెడ్డి నగర్ లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శులు సాంబమూర్తి, యార ప్రశాంత్‌ల అధ్యక్షతన మనుస్మృతి భారత రాజ్యాంగం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేయూ ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సరికావని వాటిని వెంటనే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. లౌకిక భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకై ప్రజాస్వామ్యవాదులు ఐక్యం కావాలని అయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఐద్వా, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులు నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆవుల ఉదయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ఉపాధ్యక్షులు భవాని అనిత, మంజుల, స్వాతి, షమీన, రజియా, రాజు, మానస, జరీనా, భాగ్య, లక్ష్మక్క, బాబు, భద్రం, రాజశేఖర్, మహేష్, అరుణ్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్




లష్కర్ సింగారం సొసైటీ అధ్యక్షులు సంద్ర గిరి కుమార్ అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ లష్కర్ సింగారం ఎంప్లాయ్ సొసైటీ నూతన క్యాలెండర్ ను బేతేలు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఉదయ్ శామ్యూల్, హనంకొండ సీఐ వై.సతీష్‌లు శనివారం ఆవిష్కరించారు. ఈక్యాలెండర్ ఆవి ష్కరణలో కార్యదర్శి అరికిల్ల నాని, కోశాధికారి మట్టెడ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కాట్రు ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, కె.అజంతా, న్యాయ సలహాదారులు ఆర్.అశోక్, ప్రజా గాయకుడు మైస ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజావాణిలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వరంగల్



వికలాంగుల సమస్యలను పరిష్క రించాలని నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల రాష్ట్ర అధ్య క్షులు మహమ్మద్ అజీమ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో జిల్లాలోని వికలాంగుల సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో వరంగల్ జిల్లాలో ఇప్పుడు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి ఇచ్చే రూ. 5 లక్షల స్కీములలో మొదటి ప్రాధాన్యత మా దివ్యాంగులకు కల్పించాలని అదేవిధంగా ప్రతి డివిజన్ లో దివ్యాంగులకు రావాల్సిన 5 శాతం రిజర్వేషన్ ప్రకారంగా మాకు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై.సతీష్, బత్తిని రాజు, చెన్నూరి మహేష్, కలకోట్ల వంశీ, అంకం సంపత, అశోక్, నీలం రాజు, బండారి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షులుగా శ్రీకాంత్ నియామకం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నెక్కొండకి చెందిన ముద్ర బోయిన శ్రీకాంత్ నియమి తులయ్యారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ యూత్ అధ్యక్షులుగా శ్రీకాంత్‌ను నియమించినట్లు నెక్కొండ మండల యూత్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ తెలిపారు. ఈ మేరకు నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శ్రీకాంత్‌కి నియామక పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, గుండుపల్లి ప్రభాకర్‌రావు, రావుల మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎండీ.అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | డిసెంబర్ 29, 2024 | www.navatelangana.com

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు రాజారపు వర్ష



నవతెలంగాణ-ఐనవోలు

సీఎంకప్ -2024 పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రాజారపు వర్ష ఎంపికైనట్లు హెచ్‌ఎం మంద సదానందం తెలిపారు. ఈ నెల 28,29,30, 31 తేదీల్లో మెదక్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హనుమకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాజారపు వర్షను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మహమ్మద్ సకీనాబీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు, కమిటీ సభ్యులు తాటికాయల ఆనందం, గూడ కరుణాకర్, మహమ్మద్ ఇబ్రహీం, ఇండ్ల సదానందం, ఏసిరెడ్డి రవీందర్, గూడ కరుణాకర్, పెండ్లి రాజ్‌కుమార్, కో-ఆప్షన్‌సభ్యులు గూడరాజు, ఎండీ.రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కులకై ఐక్యంగా ఉద్యమిద్దాం : డీబీఎఫ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో మనమంతా హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని, భూమి లేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధి విధానాలను వెంటనే రూపొందించి అమలు చేయాలని డీబీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో భారత రా జ్యాంగ హక్కుల విలువల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా డీబీఎఫ్ మండల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని చేసిన హామీ అమలు చేయాలని కోరారు. మండలంలోని గ్రామలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపిడివో కార్యాలయంలోని ఎంపివో కు కూలీలతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, బౌతు రాధ, పసు ల దాసు, దోమ కొమరయ్య, చుంచు సదానందం, గాజుల రాజు, చుంచు సుందర్, ప్రశాంత్, నందిపాక సంపత్, అడెపు రమ, గోవింద్ అనిత, రజిత, మేనక, వసంత, విజయ, రేణ, చిలకమ్మ, సాంబయ్యలు పాల్గొన్నారు.

ఒగ్లాపూర్ జీపీకి స్వర్గరథం బహుకరణ



నవతెలంగాణ-దామెర

సామాన్య రైతు కుటుంబం లో జన్మించి వ్యాపార రంగంలో ఎదుగుతున్న జన్మనిచ్చిన గ్రామానికి తన వంతు సహాయంగా తన తాత స్వర్గీయ కనుకుంట్ల లక్ష్మి, చిన్నవీరయ్య జ్ఞాపకార్థం కనుకుంట్ల అరుణ రాజేందర్ ఒగ్లాపూర్ గ్రామ పంచాయతీకి గ్రామ పెద్దల సమక్షంలో స్వర్గ రథాన్ని శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ రాజేందర్ దంపతులను మాజీ ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుబాసి శ్రీలత రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దామెర శంకర్, మేడిపల్లి రవీందర్, కనుకుంట్ల శంకర్, ఆకుల కోటి, కనుకుంట్ల కొమురయ్య, దేవేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్‌తల్లి హుస్సేన్‌బి అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్ర కాంగ్రెస్ నాయకుడికి,కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్,తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ మిరియాల కుమార్,దురిశెట్టి శ్రవణ్,కమలాకర్,మండల కుమార్,మౌల,కరీం, కుమార్, పార్టీ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డిని పరామర్శించిన చల్లా



నవతెలంగాణ-నడికూడ

గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మండలంలోని పుల్లిగిల్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజిరెడ్డిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయ్ శతజయంతి బుధవారం జరగగా జయంతి సందర్భంగా శనివారం బిజెపి నాయకులు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టుపల్లి ప్రకాష్ రావు, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు మోతే సుదర్శన్ రెడ్డి, దూదిపాల సుదర్శన్ రెడ్డి, మాడుగుల సాంబ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బాసాని కైలాసం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. కొప్పుల గ్రామంలో ఆడిదెల సమ్మిరెడ్డి ఇటీవల మరణించాడు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకృష్ణ, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు చంద్రమౌళి, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ప్రాంగణంలో సంచరిస్తున్న కొండచిలువ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ప్రాంగణంలో కొండచిలువ తిరుగుతుందని చుట్టుపక్కల రైతులు తెలుపుతున్నారు. గతంలో పిహెచ్‌సి ప్రాంగణంలో ముళ్లపొదల మధ్య కొండచిలువ తిరుగుతుందని రైతులు తెలపడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ జెసిబి తో ముల్లపొదలను, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. శుక్రవారం రాత్రి పిహెచ్‌సీ ముందు ఉన్న ప్రధాన రోడ్డుపై కొండచిలువ ఉండగా కొంతమంది రైతులు స్మార్ట్ ఫోన్లలో చిత్రీకరించారు.

కొండచిలువను చంపితే కఠినశిక్షలు ఉండడంతో ఏమి చేయలేకపోతున్నామని, ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి కొండచిలువను పట్టుకొని అడవి ప్రదేశంలో వదిలివేయాలని రైతులు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనదారుడిపై దాడి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ద్విచక్ర వాహనదారుడు సైడ్‌ఇవ్వలేదనే నెపంతో విచక్షణారహితంగా దాడిచేసి బంగారు ఆభరణాలు దొంగిలించుకు పోయిన ఘటనలో విచారణ చేపట్టినట్లు సీఐ పులి రమేష్, ఎస్‌హెచ్‌ఓ సతీష్‌లు తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సూరారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగనబోయిన ఐలయ్య అనే వ్యక్తి ధర్మసాగర్‌లో వ్యక్తిగత పనిముగించుకుని ఎల్కతుర్తికి తిరిగి వస్తుండగా అదేదారిలో వస్తున్న టీఎస్03ఎఫ్‌జీ 2780 అనే నెంబర్ గల కారులో ప్రయాణిస్తున్న వారు తమ వాహనానికి సైడ్ ఇవ్వడం లేదని ఆగ్రహంతో తనపై దాడిచేసి 2 తులాల బంగారు గొలుసు, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనాన్ని తీసుకువెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నల్లగొండ సభకు తరలివెళ్లిన టీఎస్ యూటీఎఫ్ శ్రేణులు



నవతెలంగాణ-సుబేదారి

నల్లగొండ జిల్లాలో జరుగుచున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు టిఎస్ యూటీఎఫ్ హనుమకొండ,వరంగల్ జిల్లా శ్రేణులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లాలో శనివారం 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు జరగనున్న దృష్ట్యా మహాసభల్లో పాల్గొనేందుకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లా బాధ్యులు ,కార్యకర్తలు 200 మంది వరకు బస్సుల్లో, కారులో తరలి వెళ్లారు. మహాసభలకు వెళ్ళిన వారిలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ,వరంగల్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, శ్రీసుజన్ ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజారామ్, అన్నా దేవి, జిల్లా కోశాధికారి రావుఫ్, జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు, కే సదానందం, మెరుగు ప్రసన్న, రాజేంద్రప్రసాద్, భాస్కర్, పి.చంద్రయ్య మల్లిక్, కే.మోజెస్, వెంకటేశ్వరరావు, గుండు కరుణాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి
- కేయూ గేటు ముందు ఘనంగా ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్‌స్కాలర్, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ .మూర్తి అన్నారు శనివారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటిగేటు ముందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎల్.మూర్తి హాజరై స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ 1970 డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు.

దేశంలో ఉన్నటు వంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తికావస్తున్నా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు.

ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వం విద్య రంగంలోని సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికల్లో విద్యార్థులే గద్దెదింపుతారన్నారు.

ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలుపరిమళ, సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, యూనివర్సిటీ లా కాలేజీ అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్, రాహుల్, సందీప్, రాజ్‌కుమార్, లయ, అనూష, ప్రవళిక , రవళి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

బలోపేతం దిశగా రెవెన్యూశాఖ

- సొంతశాఖలోకి వెళ్లడానికి పూర్వ ఉద్యోగుల ఉత్సాహం
- ఈనెల 28తో ముగిసిన గడువు



నవతెలంగాణ-నయీంనగర్

రెవెన్యూశాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగువేయడంతో గతంలో ఆ శాఖలో పనిచేసిన వీఆర్‌ఓలు, వీఆర్‌ఎలను తిరిగి సొంతశాఖలోకి తీసుకురావడానికి ఏర్పాట్లుచేస్తుంది. ఆసక్తి కలిగిన వారు ఈనెల 28వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో హనుమకొండ జిల్లాలో అర్హులైన ఆసక్తి కలిగిన ఉద్యోగులు సొంతశాఖలోకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు.

హనుమకొండ జిల్లాలోని 13 మండలాల్లో 170 రెవెన్యూ గ్రామాలు ఉండగా 2022 ఆగస్టులో జీవో నెంబర్ 121 ప్రకారం జిల్లాలో 308 మంది వీఆర్‌ఓలను వివిధశాఖల్లో సర్దుబాటు చేశారు. 2023 ఆగస్టు మాసంలో జీవో నెంబర్ 81 ప్రకారం 38 మంది వీఆర్‌ఎలను ఇతరశాఖల్లో వార్డు అధికారులుగా, లష్కర్లు, జూనియర్ అసిస్టెంట్లుగా తీసుకోగా మరో ఆరుగురు కోర్టులో కేసువేసి ప్రస్తు తం రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో రెవెన్యూశాఖను పునరుద్దరిం చడానికి గ్రామస్థాయి అధికారులు (వీఎల్‌ఓ)నునియమిస్తుంది. దానిలో భాగంగా ఆసక్తి కలిగిన గత వీఆర్‌ఓ, వీఆర్‌ఎలకు అవకాశం కల్పించింది.

దరఖాస్తు చేసేదెందరో..?

కొందరు గత రెవెన్యూ ఉద్యోగులు ప్రస్తుతం పనిచేస్తున్న శాఖలో పనిచేయడానికి ఆసక్తి కనబరుస్తున్న ట్లు తెలుస్తుంది. వివిధ శాఖల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్లు, వార్డు అధికారులుగా, నీటిపా రుదల శాఖలో పనిచేస్తున్న ఉద్యో గులు తిరిగి రెవెన్యూశాఖకు రావడానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పని చేస్తున్న శాఖలో కొనసాగితే త్వరగా పదోన్న తులు వస్తాయని భావిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తూ ...

వీఆర్‌ఓ, వీఆర్‌ఏల విద్యార్హతలకనుగుణంగా వీఎల్‌ఓలుగా నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో హనుమకొండ జిల్లావ్యాప్తంగా ఉన్న గత రెవెన్యూ ఉద్యోగులు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న శాఖ, హోదా, విద్యార్హతలు, సొంత జిల్లా, పనిచేస్తున్న చోటువంటి వివరాలను నమోదు చేస్తున్నారు. రెవెన్యూశాఖలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టుల్లో నియమించడానికి ఇంటర్‌లో గణితం చదివిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువీకరణపత్రంతో పాటు సర్దుబాటు సమయంలో ఇచ్చిన నియామక ఉత్తర్వుల కాపీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పుడు తిరిగి మరల నియమించడం కోసం వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. కానీ ఇప్పుడు వారిలో అనేక భయాలు నెలకొన్నాయి. వీరి సర్వీస్ తిరిగి మొదటి నుండి వస్తుందా ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజీవ్‌గృహకల్ప కాలనీలో సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44 డివిజన్ పరిధిలోని కడిపికొండ రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ కాలనీలో 2005 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన ఇళ్లను తరువాత ఏర్పడిన ప్రభుత్వాలు కూడా ఇప్పటి వరకు ఆ ఇళ్ల బాగోగులనూ పట్టించుకోలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర కమిషనర్ అశ్విని తానాజి వాకడే, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి రాజీవ్ గృహకల్ప బ్లాకుల్లో నివాసముంటున్న ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకొని బిల్డింగ్‌పై వాటర్ లీకేజీని పరిశీలించి అలాగే డ్రైనేజీ వ్యవస్థను అధికారులతో కలిసి పర్యవేక్షించి త్వరితగత సమ్యసలు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అధికారులకు సూచించారు.

అందుకు కలెక్టర్, కమిషనర్, మేయర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం ఇల్లులేని నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం త్వరలోనే ఇల్లు, నిరుపేదలకు ఇల్లు కట్టించేందుకు రూ.5 లక్షల సహాయం చేయబోతుందన్నారు. ఎవరూ కూడా ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు.

ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' లబ్దిదారుల ఎంపికలో రజకవృత్తిదారులకు ప్రాధాన్యనివ్వాలి

- రజకవృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి



నవతెలంగాణ-నయీంనగర్

రాష్ట్రంలో రజకులు ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగంలో తీవ్రంగా వెనుకబాటుకు గురవుతున్నారని వీరికి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు. రజక వృత్తిదారుల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి బాబు అధ్యక్షతన శనివారం నయీంనగర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కంచర్ల కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రజకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘము అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వృత్తిదారుల కోసం విశ్వకర్మ పథకం ద్వారా రుణాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది కానీ, ఇప్పటికీ రాష్ట్రంలో ఎక్కడ అమలు జరిగినట్టు దాఖలాలు లేవన్నారు. హన్మకొండ జిల్లాలో కనీసం దరఖాస్తులు తీసుకునే పరిస్థితి లేదన్నారు. రజకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పొట్లపల్లి రాజు, పున్నమి నగేష్, రాచర రమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీమాత, ఎన్.స్వప్న పి.స్వప్న మానస, సవిత, పావని తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పట్ల సేవాదృక్పథంలో మెలగాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-ఐనవోలు

తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన కుమారులు వారిని అనాథ ఆశ్రమాలకు తరలించకుండా జన్మనిచ్చిన ప్రేమామూర్తుల పట్ల సేవాదృ కృథంతో మెలగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గుంటుక సోమయ్య జ్ఞాపకార్థం కోసం వారి కుమారుల సహకారంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం గ్రామంలో అన్నదానం, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా జి.ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. గుంటుక సోమయ్య కుమారులు సేవా దృక్పథంతో దుప్పట్ల, అన్నదాన కార్యక్రమం చేయడం సంతోషమని వారికి, కుటుంబానికి సీపీఐ(ఎం) జిల్లాకమిటీ అభినందనలు తెలిపారు. పాలకవర్గాలు వృద్ధులకు పెన్షన్లు సకాలంలో ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, కాడబోయిన లింగయ్యలు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సేవాగుణాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్, పర్వతగిరి మండల కార్యదర్శి మాదాసి యాకోబు, కమిటీ సభ్యులు కే.నారాయణరెడ్డి, రామ్‌కుమార్, ఉప్పలన్న, నాగరాజు, మహేందర్, జక్కుల నరసయ్య, కే.కవిత, వనమ్మ, పోచమ్మ, యాకయ్య, కొమురయ్య, లెంకల నరసయ్య,నరేష్, రాజులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇండ్లు మంజూరు చేయాలి

- రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితుల ఆవేదన
- ఎంపీడీవోకు బాధితుల దరఖాస్తు



నవతెలంగాణ-శాయంపేట

ఇందిరమ్మ ఇండ్ల సర్వేతో సంబంధం లేకుండా రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మహిళలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో ఫణిచంద్రకు 25మంది మహిళలు వేరువేరుగా దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బాసాని కవిత, సామల రమా దేవి, వలపదాసు అనూష, జ్యోతి, పరిమల్ల అనసూయ మాట్లాడుతూ శాయంపేట నుండి ఆత్మకూరు వరకు రోడ్డు విస్తరణ పనులు కోసం రోడ్డు పక్కన ఉన్న ఇళ్లకు అధికారుల మార్కింగ్ ఇవ్వడంతో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గండ్రజ్యోతిలు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తామని హామీ ఇవ్వడంతో తామే స్వచ్ఛందంగా ఇల్లు తొలగించి గ్రామాభివృద్ధికి సహకరించామన్నారు. అయినప్పటికీ తమకు ఎలాంటి ప్రొసీడింగ్ కాపీలు అందజేయలేదన్నారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకువెళ్లి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఇందిరమ్మ ఇళ్లసర్వేతో సంబంధం లేకుండా రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు కందగట్ల సునీత, భోగి రాజేశ్వరి,రంగు సరోజన, బాసాని సబిత పాల్గొన్నారు.

మిమిక్రీ కళకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన నేరెళ్ల



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ మిమిక్రీ దినోత్సవం సందర్భంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయస్థాయికి ఓరుగల్లు కీర్తి ప్రతిష్ఠలను పెంచినటువంటి ఏకైకవ్యక్తి నేరేళ్ల వేణుమాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్వాజి రవీందర్ రావు,ఖలీల్,బైరిపాక ప్రశాంత్,పోగుల రమేష్,ముటికే రాజు, మహేష్, రాజ్ కుమార్, శ్రీనివాస్, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

శ్రీనివాస కిడ్నీసెంటర్‌లో అడ్రినల్ గ్రంధికి లాప్రోస్కోపిక్ చికిత్స : డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాదులోనే కొన్ని ఆసుపత్రులకు పరిమితమైన అడ్రినల్ కణితిని లాప్రోస్కోపిక్ పద్ధతిలో తొలగించి రోగి ప్రాణాలను కాపాడామని హనుమకొండ లోని వేయిస్తంభాల దేవాలయం ఎదురుగా శ్రీనివాస కిడ్నీసెంటర్ వైద్యులు యూరాలజిస్ట్ డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి మానస (31) ఎడమవైపు కడుపునొప్పితో వివిధ ఆసుపత్రులను చికిత్స పొంది చివరికి తమ ఆస్పత్రికి వచ్చినట్లు డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రోగికి ఎడమ అడ్రినల్ గ్రంధిలో కణితి 14 సెంటీమీటర్లు గా ఉండి స్ప్లీన్,ప్యాంక్రియాస్ ఎడమ కిడ్నీకి అతుక్కొని ఉందని గుర్తించామని తెలిపారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ అని రోగికి వివరించి లాప్రోస్కోపిక్ పద్ధతిలో మూడు గంటల పాటు శ్రమించి కణితిని తొలగించి ఆపరేషన్‌ను విజయవంతం చేశామన్నారు. యూరాలజిస్ట్ డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి తో పాటు డాక్టర్ అభినయ్, డాక్టర్ ప్రభు రామ్, అనస్తీషియా వైద్యులు సాగ్రామ్ తదితరులు లాప్రోస్కోపిక్ సర్జరీలో పాల్గొన్నారు.

ఎస్సై కి నాయకుల సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, ఉప్పురాజు, కానుగుల నాగరాజు, నరహరిశెట్టి రామకృష్ణ, ఎర్ర రాకేష్ రెడ్డి లు శనివారం కలిసి శాలువాతో సత్కరించారు.

బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలుచేయాలి : బీఏవైఎఫ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి ప్రారంభించారు. దీక్షకు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ బుర్ర నరేందర్, సీనియర్ జర్నలిస్టు సోమ శ్రీనాథ్ దీక్షకు మద్దతు తెలిపారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలం సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు. జనాభాలో సగ భాగం ఉన్న బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నయన్నారు. కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, అల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం బుట్టి శ్యామ్ యాదవ్, వడ్డకొండ వేణుగోపాల్,బీసీ ఉద్యోగుల సంఘం సందె మల్లయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, బి ఆర్ ఎస్ నాయకురాలు పుష్పితలయా,గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, నార్లగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం డిసెంబర్ 29, 2024

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న తహసీల్దార్



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారం జంపన్న వాగులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను స్థానిక తాసిల్దారు బి గిరిబాబు శనివారం అడ్డుకొని జెసిబి వాహనాన్ని సీల్ చేశారు. అనుమతులు లేకుండా వాగు పరిసరాల్లో అక్రమంగా నిర్వహించిన ఇసుక డంపులను కూడా పరిశీలించారు. వాగులో తోడిన ఇసుక గుంతలను పరిశీలించారు. జెసిబి వాహనదారులను మందలించారు. ఇసుకను అనుమతులు లేకుండా ఎక్కడికి తరలిస్తున్నారని తహసీల్దార్ అడగగా గ్రంథాలయ చైర్మన్ అనుమతులతో తరలిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలా తలిస్తారని తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ జంపన్న వాగులోని ఇసుక, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, అడవులలో దొరికే కలప సహజ వనరులు ఏదైనా అక్రమంగా తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక 'నవతెలంగాణ' దిన పత్రిక

మంగపేట ఎస్సై టివిఆర్ సూరి



నవతెలంగాణ-మంగపేట

కర్షకుల శ్రమను గూర్చి కార్మికుల హక్కులను గూర్చి పరిశ్రమించే నవ తెలంగాణ పత్రిక ప్రజల గొంతుక అని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో 'నవతెలంగాణ-2025' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై తన కలంతో గళంవిప్పే ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ప్రగతి కాంక్షించే శీల భావాలతో సామాజిక బాధ్యతతో పనిచేసే నవతెలంగాణ ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గౌడ సంఘం జిల్లా నాయకుడు పూజారి రాజు, లియో ఫ్లెక్స్ వంగరి విశ్వనాథ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి పోసిన ధాన్యం మ్యాచర్ వచ్చిన,వ్యవసాయ అధికారులు టోకెన్ ఇచ్చిన కల్లం నిర్వాహకులు ధాన్యాన్ని తూకం వేయడం లేదంటూ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు ఇప్పలపల్లి కొనుగోలు కేంద్రంపై సంబంధించిన అధికారుల పర్యవేక్షణ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నట్లుగా వాపోయారు. నిబంధనల ప్రకారం ప్యాడి క్లీనర్ పట్టి తేమశాతం 17 వచ్చినప్పటికి సెంటర్ ఇన్చార్జి కాంటాలు పెట్టడం లేదని, 20న ఏవో ధాన్యం చూసి కొనుగోలు కోసం టోకెన్ ఇచ్చినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు జరపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు పావు శాతం కూడా కొనుగోళ్లు జరగలేదని, కొనుగోళ్లు జరిగిన వాటికి కూడా డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బాధిత రైతులు చల్ల లచయ్య,కొడపర్తి రమేష్,కోడపర్తి సురేందర్, బొమ్మని సూర్యనారాయణ తదితరులు కోరుతున్నారు.



పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-టేకుమట్ల

పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలం పంగిడిపల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కాంగ్రెస్ నేతలు, ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఇక్కడ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రజాపాలనలో మత్స్యకారులకు ఉపాధి మెరుపడిందన్నారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్‌ఎంపీ, ఎంపీలకు శిక్షణ తరగతులు పునఃప్రారంభించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీ, పిఎంపిలకు ప్రభుత్వం శిక్షణ తరగతులు పున:ప్రారంభించాలని తెలంగాణ ఆర్‌ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్ కోరారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో మాట్లాడారు. స్వర్గీయ వైఎస్‌ఆర్ గ్రామీణ వైదుల సేవలు గుర్తించి ప్రతి గ్రామీణ వైద్యునికి భరోసా, భద్రత కల్పించాలనే లక్ష్యంతో పారా మెడికల్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లుగా తెలిపారు. శిక్షణ తరగతులు కొనసాగుతున్న నేపథ్యంలో వైఎస్‌ఆర్ అకాల మృతి చెందగా శిక్షణ నిలిసిపోగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పున ప్రారంభిస్తామని పదేళ్లు నిరుగార్చినట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలోనైన శిక్షణ తరగతులు పున:ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి చొప్పరి రాజయ్య, బండి సుధాకర్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు 'పుట్ట మధు' పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం గ్రామంలో ఇటీవల చనిపోయిన చల్లా పోసిరెడ్డి, ఎనకంటి రాజేందర్, ఎస్సీ కాలనీలో చనిపోయిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట మహదేవపూర్ మాజీ సర్పంచి శ్రీపతి బాబు, బీఆర్‌ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు గీతాభాయ్, మండల నాయకులు పెండ్యాల మనోహర్, సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా రాజిరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రవిసాగర్ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుషాపూర్ గ్రామస్తుడు అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు గాను బాధితురాలు టేకుమట్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై ప్రమోద్ తెలిపారు. అంకుషాపూర్‌కు చెందిన నూనెటి అరుణ్‌ను శనివారం విచారించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హైడ్రామా మధ్య ఆక్రమణల తొలగింపు

-రూ.11లక్షల అద్దె బకాయి
- అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న పది దుకాణాలు
- జేసీబీ సాయంతో కూల్చేసిన ఆర్టీసీ అధికారులు





నవతెలంగాణ-వెంకటాపురం

అద్దె ప్రాతిపదికన భద్రాచలం ఆర్టీసీ డిపో వెంకటాపురం బస్టాండ్‌లో దుకాణాల నిర్వహణకు టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు 11నెలలుగా అద్దె చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తూ, పలుమార్లు హెచ్చరించినా స్పందించడం లేదంటూ భద్రాచలం డిపో నుంచి శనివారం వచ్చిన ఆర్టీసీ డిపో అధికారులు హైడ్రామా మధ్య పది దుకాణాలను జెసిబితో కూల్చివేశారు. భద్రాచలం డిపో టీజీఎస్‌ఆర్‌టిసి పరిధిలోని వెంకటాపురం బస్టాండ్‌లో 21దుకాణాలకు 10ఇ10 ఖాళీ స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు టెండర్ల ద్వారా ఎంపిక చేశారు. అందులో 19నవంబర్2023న 4దుకాణాలకు టెండర్ అగ్రిమెంట్ కడుగు ముగిసింది. అద్దె సక్రమంగా చెల్లించడం లేదంటూ ఒకటి డిసెంబర్ 23న ఒక దుకాణం, 9 జనవరి2024న మూడు దుకాణాలు ఆర్టీసీ అధికారులు టెర్మినేట్ చేశారు. పది దుకాణాల నిర్వహణకు సంబంధించి ఆరు నెలల క్రితం టీజీఎస్‌ఆర్టిసి అధికారులు భద్రాచలం ఆర్టీసీ డిపోలో టెండర్లు నిర్వహించారు. ఆ టెండర్ల నిర్వహణలో షాప్ నెంబర్ 4, 5, 11, 12, 19 ,21 దుకాణాలకు టెండర్లు పడ్డాయి. మిగతా ఐదు షాపుల నిర్వహణ కొరకు ఎవరు ముందుకు రాలేదు. మరొక ఐదు దుకాణాలకు టెండర్లు నిర్వహించకపోవడంతో ఎవరు ముందుకు రాలేదు.

అధికారులు హెచ్చరించినా స్పందించని వ్యాపారులు

గడువు ముగిసిన దుకాణాలు ఆర్టిసి కాంప్లెక్స్‌లో స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణ నిర్వాహకులను డిపో మేనేజర్ బి తిరుపతి పలుమార్లు హెచ్చరించారు. ఎవరు స్పందించక పోవడంతో బస్టాండ్ ఆవరణలో దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. దుకాణాల తొలగింపుకై పలుమార్లు నోటీసులు అందించినా స్పందించడం లేదని, దుకాణాలు వెంటనే ఖాళీ చేయాలని తెలిపినప్పటికీ ఎవరు స్పందించడం లేదని డిపో మేనేజర్ తిరుపతి పేర్కొన్నారు.

పది షాపులు కూల్చివేత...

ఖమ్మం రీజినల్ నుంచి వచ్చిన డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి ఎం రవీందర్ ,భద్రాచలం డిపో మేనేజర్ బి తిరుపతి, ఖమ్మం రీజనల్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఆర్ కోటజీ, భద్రాచలం ఆర్టీసీ సీఐ గౌతమి, ఎస్ వెంకన్న, రీజనల్‌లోని అన్ని డిపోలకు చెందిన సుమారు 80మంది ఉద్యోగులు వెంకటాపురం బస్టాండ్‌కు చేరుకొని షాపులు తొలగించకుంటే చర్యలు తీసుకుంటామని ఉదయం నుంచి ప్రచారం చేసినప్పటికీ నిబంధనల విరుద్ధంగా వ్యాపారం చేసుకుంటున్న దుకాణ నిర్వాహకులు కనీసం స్పందించకపోవడంతో జేసీబీ సహాయంతో నిబంధన విరుద్ధంగా బస్టాండ్ సమీపంలో వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణాలను కూల్చివేశారు. దీంతో వెంకటాపురం బస్టాండ్ సమీపంలో ఉదయం నుంచి రాత్రి 8గంటల వరకు హై డ్రామా చోటు చేసుకుంది.

కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు, రైతుబంధు వర్తింపజేయాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

పోడు భూముల్లో కాస్తు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు అందజేసి రైతుబంధు పథకం వర్తింపజేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో వందలాది మంది రైతులకు పట్టాలు లేక, ప్రభుత్వ పథకాలు వర్తించక బ్యాంకు రుణాలు రాక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో కాస్తు కాలం తీసేయడం వల్ల అనేక మంది రైతులు అయోమయంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పోడు రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటి వరకు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. మండలంలో ఎంజాయ్మెంట్ సర్వే చేసి కాస్తులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలని, వారికి రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రైతుల సమీకరించి ఢిల్లీ రైతుల పోరాట తరహాలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ సృజన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండు రామస్వామి, సామ చంద్రారెడ్డి, సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం, మహేందర్, మారబోయిన సారయ్య, కడారి నాగరాజు, గుండు లెనిన్, పల్లపు రాజు, ముమ్మిడి ఉపేంద్రచారితో పాటు 200మంది రైతులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో 20 కుటుంబాలు చేరిక



నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని కే కొండపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20కుటుంబాలు సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో చేరారు.శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) పేద ప్రజానీకానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రీయ రహదారి అత్యంత దారుణంగా ఉందని, రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రజల అనేక అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కే కొండాపురం గ్రామస్తులకు కొన్నేండ్లుగా నాయక పోడు(ఎస్టీ) సర్టిఫికెట్లు పొంది ఉన్నారని, కొద్ది రోజులుగా వీరంతా ఎస్టీలు కాదని, ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు తాసిల్దార్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సర్టిఫికెట్ పొందే వరకు పోరాట నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల కమిటీ నాయకులు కట్ల నరసింహాచారి చిట్టెం ఆదినారాయణ పరిశీల రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బాణారి సమ్మయ్య, గణేషు, శ్రీనివాసరావు, సురేష్, రాణి, ప్రభావతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్ కాలనిలోని ఆచార్య జయశంకర్ ఉద్యానవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పరిశీలించారు. ఉద్యానవనంలోని ఓపెన్ జిమ్, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లల ఆటవస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో కొత్త ఆటవస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో వేసిన రబ్బరు టైల్స్ పాడైపోయాయని వాటిని మార్చాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఉద్యానవనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ బావుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జయశంకర్ ఉద్యానవనం అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, కమిషనర్ రాజేశ్వర్, పట్టణ ప్లానింగ్ అధికారి సునీల్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పనులను పూర్తి చేయాలి

అంగన్వాడీ కేంద్రాలు మరమ్మతులు, రంగులు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పంచాయతీరాజ్, టిజిఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, టిజి ఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 కేంద్రాలు అప్ గ్రేడ్, 50 కేంద్రాల్లో మంచినీరు, 64 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 64 కేంద్రాలకు రంగులు వేయు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, పీఆర్, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలం వేషాలపల్లి, భాస్కర్‌గడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంలో కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి, సౌకర్యాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి అయ్యారు. రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ధాన్యం మిల్లులకు రవాణా చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, ప్యాకింగ్ వంటి కార్యకలాపాలు సజావుగా జరుగుతున్నాయా లేదా అని రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు మరింత సులభతరంగా, పారదర్శకంగా సేవలందించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ'

తహసీల్దార్ గిరిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్
తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక 'నవతెలంగాణ' అని తహసిల్దార్ బాధ గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, సీపీఐ(ఎం) నాయకులు దాసరి కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో 'నవతెలంగాణ-2025' నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని అభివర్ణించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మేడారం ఆర్ఐ రాజు, మాజీ మండలాధ్యక్షులు బందారు చంద్రయ్య, నాయకులు భూపతి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



చెవిలో పువ్వుతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె పంతొమ్మిదో రోజుకు చేరుకుంది. శనివారం సమ్మెలో భాగంగా వినూత్నంగా ఉద్యోగులంతా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి గతేడాది టీపీసీసీ అధ్యక్షులుగా ఉండి సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాన్ని చెవిలో పువ్వు పెట్టినట్టుగా చేసి మాట తప్పకూడదని, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నారు. గనుక వెంటనే స్పందించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఆలస్యమైతే ఆలోపు పేస్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు సోమానాయక్, ఆల్ పెన్షనర్స్ ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ దేవ్ సింగ్, కోశాధికారి బాలునాయక్, మాజీ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పోరిక రవీందర్, ములుగు జిల్లా సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ పోరిక శ్యామల నాయక్, బంజారా ఐక్యవేదిక సభ్యులు కొర్ర రాజన్న, అజ్మీరభావ్‌సింగ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి పాల్గొన్నారు.



మెపా జిల్లా ఉపాధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-ములుగు

మెపా జిల్లా ఉపాధ్యక్షులుగా భూమ నరేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్‌ముదిరాజ్‌ల రాష్ట్ర కమిటీ నియమించి నియామక పత్రం అందజేశారు. మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ములుగు జిల్లా) కార్యాలయంలో ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్‌ముదిరాజ్ అధ్వర్యంలో శనివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నిక నిర్వహించి అనంతరం రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా రమేష్, కిరణ్‌కు నియామక పత్రాలు అందజేశారు. నూతంగా ఎన్నికైన నరేష్, కిరణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్‌కుమార్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్‌లకు, రాష్ట్ర, ములుగు జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్, ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామ కష్ణ, దండు చిరంజీవి, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజన్న, వెంకటనర్సయ్య సాంబయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలి

తాడ్వాయి తహసీల్దార్ గిరిబాబు



నవతెలంగాణ-తాడ్వాయి

ఇందిరమ్మ ఇండ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని స్థానిక తహ సిల్దార్ బీ గిరి బాబు అన్నారు. మండలంలోని నార్లా పూర్ గ్రామంలో జరుగుతున్న ఇదిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అసలైన లబ్దాలకు ఇల్లు కేటాయించాలని సూచించారు. అర్హుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి ధర్మేందర్, కారోబార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోర్టుధిక్కరణ కేసులో ఎస్ఐకి వారంరోజుల జైలు

నవతెలంగాణ-జనగామ

కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఒకరిని అరెస్టు చేసిన ఎస్ఐకి వారం రోజుల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించడంతోపాటు బాధితుడికి పరిహారంగా రూ.50 వేలు చెల్లించాలని శుక్రవారం హైకోర్టు తీర్పు వెలువరించింది. జనగామ జిల్లాలోని తరిగొప్పుల పోలీసుస్టేషన్‌లో ధాన్యం అమ్మకాలకు సంబంధించి నమోదైన కేసులో తనను నిందితుడిగా చేర్చడంపై గొలుసు నర్సయ్య హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన హైకోర్టు నోటీసులు జారీచేసి, చట్టప్రకారం దర్యాప్తు చేయాలని ఆదేశించింది. వాటిని పట్టించుకోకుండా ఎస్ఐ నరేష్ 4 రోజుల తరువాత నర్సయ్యను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. దీంతో నర్సయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు జస్టిస్ కె.సురేందర్ విచారణ చేపట్టారు. ఎస్ఐ నరేశ్‌యాదవ్‌కు కోర్టు ధిక్కరణ కేసుకింద వారంరోజుల జైలు శిక్ష విధించారు.కాగా అప్పీలుకు అవకాశం కల్పించాలన్న పీపీ అభ్యర్థన మేరకు తీర్పు అమలును 10 రోజులపాటు నిలిపివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నలుపు రంగు దుస్తులతో నిరసన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న నిరవదిక సమ్మె శనివారంతో 19వ రోజుకు చేరింది. స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాల ఉద్యోగులు నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండలం బాధ్యులు గోరంట్ల యాదగిరి మాట్లాడుతూ గత 18 ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని, ఎన్నటికైనా ప్రభుత్వాలు కనికరించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తారని నమ్మకంతో తమ వంతు కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప, తమ బతుకులు మారడం లేదని, ఇకనైనా తమ ఉద్యోగాలను పర్మనెంట్‌చేసి ఆదుకోవాలని కోరారు. 19 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో తమ నిరసనను ఇలాగే కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు వెంకటేశ్వర్లు, రవీందర్, లవన్, పల్లాటి సువర్ణరాణి, జ్యోతి, తాటికొండ రమేష్, తిరునగరి శ్రావణ్, వెంకటస్వామి, సింగపురం సునీత, పులి రాజేశ్వరి, కె రజిత, పి మంజుల, స్వామి, భాగ్యలక్ష్మి, రమణ, కుమార్, విజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బస్సును ప్రారంభించిన ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామం నుండి శబరిమలకు బయలుదేరిన బస్సును డిపో మేనేజర్ స్వాతి శనివారం ప్రారంభించారు. ఈనెల 28న ప్రారంభమైన ఈ బస్సు వివిధ దర్శనీయ ప్రదేశాల మీదుగా ఎరిమేలి అక్కడి నుండి పంబకు చేరుకుంటుంది. దర్శనానంతరము తిరుగు ప్రయాణంలో పంబ నుండి బయలుదేరిన ఈబస్సు 2025 జనవరి 4న కంచనపల్లికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో డిపో సూపరింటెండెంట్ యాదమణిరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కొల్లిపాక తిరుమలేష్ అనారోగ్యంతో జనగామ ఏరియా ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. తిరుమలేష్ కుటుంబ సభ్యులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అతని వెంట చెవిటి శ్రీకాంత్, బింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



పద్మశాలీల క్యాలెండర్ ఆవిష్కరణ మండల కేంద్రంలోని బచ్చన్నపేట పద్మ వంశీ పద్మశాలి సేవా సంఘంలో శ్రీశివ భక్త మార్కండేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గణపురం ఆనంద్, గుర్రపు బాలరాజు, పెండ్యం నాగేష్, వేముల మురళి,మచ్చ నరేందర్, బేతి కష్ణమూర్తి, గోలి బుచ్చిరాజు, వేముల వెంకటేష్, గణపురం వెంకటేష్, కుడికాల లక్ష్మయ్య, గణపురం నగేష్, మచ్చ నాగేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా 87వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా 87వ జయంతిని శనివారం మండలంలోని శివునిపల్లిలో నిషా బీనాపీనేక సంఘ్ కమిటీ ప్రతినిధి, గంగా జమున వ్యవస్థల యజమాని యంజాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ధర్మకర్త గోలి రాజశేఖర్, స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,ఫోటో గ్రాఫర్ మొగుదుంపురం కిషోర్,చిన్ని, నాయకులు పూంద్రు నవీన్‌రెడ్డి, రమేష్, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని నమిలిగొండ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం -1లో టీచర్ రజిత ఆధ్వర్యంలో శనివారం ప్రీస్కూల్స్ కార్యకలాపాలు నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ రూపొందించిన విషయం తెలిసిందే. కాగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు అంగన్ కిషోరాలతో కార్యకలాపాలు నిర్వహించి, నివేదికపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ నిర్వాహకురాలు రజిత, పిల్లల తల్లులు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరు

శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే తెలంగాణ స్వరాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ 140 ఆవిర్భావ దినోత్సవం జరిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మన దేశానికి పరాయి పాలన బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్, ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, ఏఎంసీ డైరెక్టర్ కాడబోయిన రమేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, ఆత్మకూర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, వడ్డేపల్లి ప్రసాద్, మండల కార్యదర్శి మంతుర్తి రవి యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కాడబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని యునైటెడ్ ఫైపోరం పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆయన చేసిన చట్టాలను భ్రష్టు పట్టించకుండా వాటిని అమలు పరచడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళిఅవుతుందని ఆర్టీఐ భావిస్తుందన్నారు.

ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ముత్తోజు వేనాచారి, మండల కోకన్వీనర్ శనిగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

నవతెలంగాణ-బచ్చన్నపేట



గ్రామపంచాయతీ ఉద్యోగులు చేపట్టిన టోకెన్ సమ్మె రెండో రోజుకు చేరుకుంది.శనివారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది సమ్మెలో పాల్గొనితమ న్యాయమైన సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఆందోళన విరమించేది లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని రద్దుచేసి. జీవో 60 ప్రకారం వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.అలాగే అర్హులైన కారోబార్లను బిల్ కలెక్టర్లను, సహాయ కార్యదర్శులు నియమించాలని అన్నారు.పెండింగ్ వేతనాలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం నేతలు కొమురవెల్లి శ్రీనివాస్, అన్వర్ ,రాజు ,బాబు గౌడ్ లలిత, శ్యామల, అశోక్, దయాకర్ ,కిష్టయ్య, అంజి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కలెక్టర్ ముట్టడికి తరలి వెళ్లారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలి

- సర్వే పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలను గుర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం పాలకుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డిఆర్‌డిఏ పిడి, మండల ప్రత్యేక అధికారిణి వసంతతో కలిసి పరిశీలించారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులతో జూమ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సర్వేపై విష నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సర్వేనిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సర్వేలో కాలయాపన చేయడం వల్ల అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరి వివరాలను చరవాణిలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాములు, హౌసింగ్ డిఈ సాయి రామ్ రెడ్డి, పీఎస్ వెంకటాచారి పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి మన్మోహన్‌సింగ్ మృతి విచారకరం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మాజీప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త, మహా నాయకులు, సంస్కరణవాది, అన్నింటికీ మించిన గొప్ప మానవతావాదియని ఆయన మరణంతో దేశం మహోన్నత వ్యక్తిని కోల్పోయామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజక వర్గంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ సముచిత ఆలోచనతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. నిర్ణయాలు తీసుకోవడంలో మన్మోహన్ సింగ్ సమగ్రత, పారదర్శకత.. అన్నింటికీ మించిన మానవీయ స్పర్శను జోడించేవారని, నవభారత శిల్పులల్లో మన్మోహన్ సింగ్ ఒకరని కొనియాడారు. గౌరవ మర్యాదలు ఎలా పాటించాలో ఆయన తన ప్రవర్తన ద్వారా చూపించారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఆర్థికవేత్తగా, అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. 2004

యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేండ్ల పాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. అసమాన్య ఆర్థికవేత్తను పరిపాలన రక్షకుడిని దేశం కోల్పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఎఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, పోలేపల్లి రంజిత్ రెడ్డి,మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు గన్ను నర్సింహులు, గుజ్జరి రాజు, బెల్లపు వెంకటస్వామి, ఇంద్ర సేనారెడ్డి, సింగపురం వెంకటయ్య, నాగరబోయిన శ్రీరాములు, యువనాయకులు ఇల్లందుల విజయ్, రాపోలు చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యార్థులకు పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్లు మామిడాల రమేష్, పొదల లవకుమార్ అధ్యక్షతన ఏర్పాటైన సమవేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం చేతులమీదుగా డిసెంబర్ 30, 31 తేదీల్లో జరిగే 54వ ఆవిర్భావ దినోత్సవ లోగో ఆవిష్కరించి మాట్లాడారు. 1970లో కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో 70మంది విద్యార్థులతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించారన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ దశలవారీగా పోరాటం చేస్తుందని గుర్తుచేశారు. దాదాపు 54సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులకు న్యాయం చేసే విధంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ముందంజలో ఉన్న విద్యార్థి వేగుచుక్కగా అభివర్ణించారు. గత ఐదేండ్ల కాలంలో పెండింగులో ఉన్న విద్యార్థి ఉపకార వేతనాలు సుమారు 8300 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఇష్టారీతిన అధిక ఫీజులు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న సంబధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, తక్షణమే విద్యాశాఖకు రాష్ట్ర ప్రతినిధిని నియమించాలని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే ఇవ్వాలని లేని పక్షంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు దాసగాని సుమ, యాకన్న రాథోడ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

- జల్సాల కోసమే దొంగతనం
- సీసీపుటేజ ఆధారంగా దొంగను పట్టుకున్న పోలీసులు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



జల్సాల కోసం దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో దొంగను అరెస్టు చేసిన అనంతరం వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య తో కలిసి డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి లో గల చారగుండ్ల మల్లయ్య కాలనీలో నివాసముంటున్న బోడ లలిత హనుమకొండలో ఉద్యోగం చేస్తుందని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కరణం సాయికుమార్ ఈనెల 18న రాత్రి ఇంటి తాళం పగులగొట్టి, ఇంట్లో చొరబడి 13 తులాల బంగారం, 40 తులాల వెండిని అపహరించాడని తెలిపారు. వాటి విలువ నాలుగు లక్షల 6000 ఉంటుందని వివరించారు. దొంగతనానికి పాల్పడి వాటితో వచ్చే డబ్బులతో జల్సాలు చేయవచ్చని నిందితుడు దొంగతనాలకు పాల్పడుతున్నాడని వివరించారు. పాలకుర్తిలో దొంగతనానికి పాల్పడే ముందు రెండు రోజులు పాలకుర్తి లోనే ఎవరికి అనుమానం రాకుండా బస చేశానని నిందితుడు ఒప్పుకున్నాడని వివరించారు. లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందాన్ని ఏర్పాటు చేసి పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ పోలీసు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా పాలకుర్తి బస్టాండు వద్ద దొంగతనానికి పాల్పడిన సాయికుమార్ ను పట్టుకొని దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకొని, నిందితున్ని అదుపులో తీసుకున్నామని తెలిపారు. దొంగతనానికి పాల్పడిన సాయికుమార్ ను విచారించగా 13 తులాల బంగారం, 40 తులాల వెండిని దొంగిలించింది వాస్తవమేనని ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగతనానికి పాల్పడిన సాయికుమార్ గతంలో లింగాల ఘనపూర్ లో రెండు, రాయపర్తి లో ఒకటి, కీసర, జవహర్ నగర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి ఆభరణాలను, నగదును దొంగిలించి ఫిబ్రవరి నెలలో జైలుకు వెళ్లాడని తెలిపారు. సెప్టెంబర్ నెలలో జైలు నుండి బయటికి వచ్చిన సాయికుమార్ నేర ప్రవత్తిని మానకొండ నే మళ్ళీ దొంగతనాలకు పాల్పడుచున్నాడని తెలిపారు. దొంగతనానికి పాల్పడిన సాయికుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని తెలిపారు. సీసీ పుటేజీ ఆధారంగా దొంగతనానికి పాల్పడిన సాయికుమార్ ను పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. దొంగతనాలను నివారించేందుకు ప్రతి కాలనీలో, ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఐక్యమత్యంతో, ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సీసీ పుటేజీ ఆధారంగా దొంగను పట్టుకోవడంలో ప్రతిభను కనబరిచిన పోలీసులను వరంగల్ సిపి అభినందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం లింగారెడ్డి, ట్రైన్ ఎస్సై శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సోమిరెడ్డి, కానిస్టేబుల్ లు వల్లాల రాజ్ కుమార్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు డీజేలకు అనుమతి లేదు

2025 నూతన సంవత్సర వేడుకలకు డీజేలకు అనుమతి లేదని, అనుమతులు లేకుండా డీజే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ హెచ్చరించారు. శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. మైకులు ఏర్పాటు చేసుకుంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలను యువత ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బందులు చేసే చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం. లింగారెడ్డి, ట్రైనీ ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీపతిపల్లి సమస్య పరిష్కారానికి అధికారుల పరిశీలన



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం శ్రీపతి పల్లి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఇటీవల మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యల పరిష్కారం కోసం విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకిచ్చిన ఆదేశాల మేరకు శనివారం గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం అధికారులు పరిశీలించారు. ప్రధానంగా గ్రామంనుంచి బొంతగట్టు నాగారం వెళ్లేదారిలో బర్మ చంద్రలింగం బావి దగ్గరలోని కల్వర్టు, ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని మండవారి బావి దగ్గర కల్వర్టు, కర్నాల గుట్టకు వెళ్లే దారిలో స్మశాన వాటిక సమీపంలోని కల్వర్టు, వీటితోపాటుగా బొంతగట్టు నాగారం, సమ్మక్క సారలమ్మ జాతర వరకు వెళ్లే బీటీ రోడ్డు పనులకు నివేదిక సమర్పించి, ఎమ్మెల్యే సూచనలతో ముందుకు సాగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తక్షణమే తమ గ్రామసమస్యల పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కడియం చూపిన చొరవతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ రాజగోపాల్, ఏఈ, అధికారులు, నాయకులు రంగు రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామానికి సేవ చేయడం సంతృప్తినిస్తుంది

- దాత కోడూరు లావణ్య మహేశ్వర్ రెడ్డి
- ఈరవెన్నుకు వైకుంఠ రథం బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామానికి సేవ చేయడం, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతప్తినిస్తుందని ఈరవెన్ను గ్రామానికి చెందిన కోడూరు లావణ్య మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈరవెన్ను గ్రామానికి లక్ష్మీ నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా లావణ్య మహేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని లక్ష్యంతో గ్రామాన్ని అభివద్ధి చేయడంలో ప్రత్యేకదృష్టి పెట్టామని తెలిపారు. వైకుంఠ ప్రధాని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివవృద్ధి కోసం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయం అందించామన్నారు. బతుకమ్మ విగ్రహం ఏర్పాటులో ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. గ్రామాభి వృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ నాయకులు కోరారని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉత్పన్నమైన పరిష్కారం చేసేందుకు అండగా ఉంటానని, పేదలకు బాసటగా నిలుస్తానని తెలిపారు. వైకుంఠ రథాన్ని అందించిన లావణ్యమహేశ్వర్‌రెడ్డిలను గ్రామస్తులు సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బీర్రు సోమేశ్వర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి బుచ్చమ్మ సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, తొర్రూర్ సొసైటీ మాజీ చైర్మన్ కూస భాస్కర్ రెడ్డి, నాయకులు చిట్యాల ఐలమ్మ తుడుసు మల్లేష్, సింగిరెడ్డి స్వామి, కొనకటి ఎల్లయ్య, ఎర్ర నరసయ్య పొన్నాల దామోదర్, భీమయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



టస్సార్, పత్తి, మిర్చి ఎగుమతి చేసేందుకు జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి టస్సార్, పత్తి, మిర్చిలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు జిల్లాస్థాయి వెబ్సైట్ రూపొందించాలని తెలిపారు. రైతుల పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి, గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులను గుర్తించడానికి, వ్యాపారాల నిర్వహణకు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. జిల్లానుండి ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ చర్యలు చేపట్టాలన్నారు.ఉత్పత్తి నాణ్యతా, నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తూ రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

ఈ సమావేశానికి వర్చువల్ ద్వారా హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ ఫారెన్ ట్రేడ్ ప్రతినిధి శైలజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం సిద్దార్థ, నాబార్డు డీడీఎం రవి కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన వనశాఖాధి వెంకటేశం, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ఏడి రాఘవరావు, జిన్నింగ్ మిల్లు, రైస్ మిల్లర్ల, టస్సార్ కో ఆపరేటివ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ

- రూ.లక్షా14వేల71ల రికవరీకి ఆదేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరం 01-04-2023 నుండి 31-03-2024 వరకు మండలంలోని 18 గ్రామపంచాయతీలో కూలీల ద్వారా రు.4,44,67,006 ఖర్చు చేసిన నీధులపై చేపట్టిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వేదికలో లక్షా14వేల71 రూపాయల రికవరికి జిల్లా అధికారులు ఆదేశించారు. మండలంలోని 18 గ్రామాల్లో గ్రామాల్లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీనిమిత్తం ఆడిట్‌బృందం వారంరోజుల పాటు పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. సామాజిక తనిఖీలో తనిఖీ బృందం గుర్తించిన అవకతవకలను ప్రజావేదికలో చదివి వినిపించగా బాధ్యులపై క్రమశిక్షణలలో భాగంగా సిబ్బందికి పెనాల్టీ,రికవరీ రూపేనా రూ.1,14,071లను విధించారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక ప్రొసీడింగ్ అధికారి నరేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా విజిలెన్స్ అధికారి రూబీన, క్వాలిటీ కంట్రోల్ అధికారి కె.ధరమ్‌సింగ్, అంబుడ్స్‌మెన్ ఆర్.శ్రీనివాస్, ఏ రవీంద్రనాథ్, కే.వెంకటేశ్వర్లు ఎంపీడీవోలు, ఎపిఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ సామాజిక తనిఖీలో వచ్చిన అభియోగాలపై సిబ్బందికి త్వరలో షోకాజు నోటీసులు జారీచేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
ఆదివారం డిసెంబర్ 29, 2024
www.navatelangana.com



పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- లయన్స్ క్లబ్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు సేవ చయడమే లక్ష్యంతో ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిరంతరం పేద ప్రజలకు అనేక రకాలుగా శాశ్వత సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ 324-ఎఫ్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి తెలిపారు శనివారం మహబూబాబాద్ లో మూడు అనాథ శరణాలయం, బాలసదన్ లో విద్యార్థులకు నిత్యవసర న్యూట్రిషన్ కిట్‌లను అందజేశారు. లయన్స్ క్లబ్ భవన్‌లో 20 మందికి దుప్పట్లు, ఆరుగురు కి సైకిళ్ళు, ఇద్దరికీ కుట్టుమిషన్లను అందజేశారు. లయన్స్ క్లబ్ గవర్నర్‌కు స్థానిక ఫాతిమా హై స్కూల్ వద్ద లయన్స్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో కుందూరు వెంకటరెడ్డి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 13 లక్షల మంది సభ్యులు ఉన్నారని వీరంతా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2010లో ఏర్పడిన తమ శాఖ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో క్లబ్ సభ్యత్వాన్ని పెంచి క్లబ్ సేవలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, చాడ అశోక్‌రెడ్డి, కోశాధికారి అనుమాన సిద్ధార్థ , క్లబ్ రీజియన్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, క్లబ్ అదనపు క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు రేవూరి రమణారెడ్డి, పుట్ట హరికిషన్‌రెడ్డి, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, నూకల నరసింహారెడ్డి, కొండపల్లి కేశవరావు, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మాలే కాలినాథ్, నాయిని రంజిత్, పరకాల రవీందర్‌రెడ్డి, నవాబ్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



సమగ్ర కుటుంబసర్వేలో ఎన్యూమరేటర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులకు, సూపర్‌వైజర్లకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గణపురం భిక్షపతి నారెడ్డి రామలింగారెడ్డి కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయుట కొరకు ఉపాధ్యాయుల జాబితాను మండల విద్యాధికారికి సమర్పి ంచాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ కోడూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గునిగంటి శ్రీనివాస్,కార్యదర్శులు రఫీక్ మరియు బానోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

కార్మిక శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక శాఖలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యంలు అన్నారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ నిర్ణయంలో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లలో డీఆర్‌వోకు ఒక వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన కార్మిక శాఖ ఖాళీలను భర్తీ చేసి కార్మికులకు రకరకాల సేవలను అందుబాటులోకి తేవాలని లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు అన్నారు. స్పందించిన డిఆర్ఓ ఉన్నతాధికారులకు తెలియజేస్తారని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు పాడియ బీకు, గుండె శ్రీను, ఈసం కాంతారావు, బందు రాము, యాకయ్య, సాంబయ్య, యాకయ్య తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్వే రెమ్యునరేషన్ చెల్లించాలి

నవతెలంగాణ -కురవి



సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి, సీరోలు మండల శాఖల ఆధ్వర్యంలో శనివారం కురవి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కురవి, సీరోలు మండలాల అధ్యక్షులు గుండ్ల విజయ్‌కుమార్, సజ్జనపు విద్యాసాగర్‌లు మాట్లాడుతూ గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని, అలాగే ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయుట కొరకు సర్వేలో పాల్గొన్న అందరూ ఉపాధ్యాయుల హాజరు జాబితాను మండల విద్యాధికారికి త్వరగా సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో కురవి, సీరోలు ప్రధాన కార్యదర్శులు ఓదెల శివకుమార్, అక్కినపల్లి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు, మండల నాయకులు వెంపటి విజయరాజ్, బత్తిని శ్రీనివాస్, రహీముద్దీన్, చిందం శ్రీనివాస్, మూరగుండ్ల రవి, శీలం వెంకటరాజు.. గోరంట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

ఎంపీడీఓకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఆసం ఘం మండల శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల శాఖ అధ్యక్షులు జి.కిషన్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ తసర్వేలో పని చేసిన కాలానికి డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీపీటీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.బావుసింగ్, మాజీ జిల్లా కార్యదర్శి కె.ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులు రామేశ్వరరావు, బి.లక్ష్మయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల పాదయాత్ర

23వ రోజు నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా శనివారం ఐదు కిలోమీటర్ల పాదయాత్రను స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి అనంతాద్రి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దకు పాదయాత్రగా వెళ్లారు. ఈసందర్భంగా జేఏసీ అధ్యక్షులు మహంకాళి వీరన్న మాట్లాడారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్న మేము 300 మందిని పాదయాత్రగా బయలుదేరి అనంతాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని దేవుడి పాదాల వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క వినతి పత్రాన్ని ఉంచడం జరిగిందన్నారు. ఆదేవుడు కనికరించి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసే విధంగా సీఎం మనసు మార్చాలని కోరారు ఎర్రటి ఎండలో పాదయాత్రగా బయలుదేరి ఐదు కిలోమీటర్లు నడిచి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, 16 కేజీబీవీల ప్రత్యేక అధికారినిలు ఓకే మున్ని, బాబులాల్ రవి, ప్రభాకర్, అనిల్ భిక్షపతి, స్వాతి రాజశ్రీ, జిల్లా కమిటీ, వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సునీత నియామకం..

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునీతను మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా సునీత లాయర్‌గా మహబూబాబాద్ కోర్టులో సుమారుగా పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. మండలానికి చెందిన ఒక మహిళ ఏజీపీగా నియామకం కావడం పట్ల మండల ప్రముఖులు, ప్రజాప్ర తినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

అమరుల స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ



అమరజీవి కామ్రేడ్ పిట్టల దుర్గయ్య స్ఫూర్తితో మరిపెడ మండలంలో ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పురుషోత్తమయగూడెం గ్రామంలో శనివారం కామ్రేడ్ అమరజీవి పిట్టల దుర్గయ్య 14వ వర్ధంతి సభ మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అధ్యక్షతన జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం దగ్గర సభ జరిగింది. ఈసందర్భంగా దుర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మండలంలో సాగునీరు ఎస్సారెస్పీ 60-డీబీఎం కాలువ కోసం మరిపెడ మండలంలో రైతాంగాన్ని కదిలించి పోరాటాలు చేయడంలో ముందున్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతుండగా రైతుల్ని కదిలించి అరికట్టేందుకు పోరాడారన్నారు. 2008 భూ పోరాటంలో పాల్గొని కేసులను భరించారని,. మరిపెడ మండల పార్టీ మండల కమిటీ సభ్యులుగా రైతు సంఘం మండల కార్యదర్శిగా ప్రజలకు సేవలు అందించారని దుర్గయ్య స్ఫూర్తితో మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, జిన్న లచ్చన్న, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, మండల నాయకులు నందిపాటి వెంకన్న దొంతు సోమన్న , అల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి దుర్గయ్య, రామన్న, బయ్య సురేష్, ఎర్ర వెంకన్న, జిన్నా మాధవీ, ఎల్లమ్మ కుటుంబ సభ్యులు పిట్టల శ్రావణ్ సునీత, పద్మ, గ్రామ నాయకులు కంచు కంట్ల పిచ్చయ్య, అనసూయ, జయమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి



- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51వ నెంబర్ జీవోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి టోకెన్ సమ్మెకు దిగామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిఎడల జనవరి 4వ తేదీ తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పంచాయతీ కార్యాలయంలోని డీఎల్‌పీవో కనకదుర్గకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఎండీ.మొహినుద్దీన్, బొల్లం ఎల్లయ్య, ఉపేంద్రచారి, నాగేశ్వరరావు, లతీఫ్, అశోక్, దస్తగిరి, దాసు, కనకలక్ష్మి, యాకలక్ష్మిలు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేసే దాకా పోరాటం ఆగదు..

- ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి
- జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆశా బస్సు జాతా

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేసేదాకా పోరాటం ఆగదని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాత జిల్లా కేంద్రంకు చేరుకుంది. బస్టాండ్ ఏరియాలో ప్రదర్శన నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. బృందం సభ్యులకు ఎర్ర కండువాలు కప్పి స్వాగతించారు. సభలో ఆమె మాట్లాడుతూ టార్గెట్‌లు పెట్టి పని చేయించడం, శ్రమదోపిడికి గురి చేయడం లాంటివి మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యం పైన పెట్టే బడ్జెట్‌ను తగ్గిస్తున్నదని విమర్శించారు. వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో ప్రధానమంత్రి మునిగి తేలాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆశాలకు తమ ఆరోగ్యాలను ఫణంగా పెడుతూ పనిచేస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఆశాల సమ్మె చలో హైదరాబాద్ కార్యక్రమాల సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగలకు సెలవులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఆశా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.సునీత, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు ప్రసంగించారు. రాష్ట్ర బస్సుజాత సభ్యులు ఆర్.సాధన, ఎస్.పద్మ, బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, రాజమౌళి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ, ఉపేంద్ర, సుజిత, రమాదేవి, ఆసియా, స్వరూప, విజయ, జయసుధ, రేణుక, జ్యోతి, చంద్రకళ, కాశేశ్వరీ, నళిని, రాధలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,
- మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

పెండింగ్‌లో ఉన్న 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య కోరారు. శనివారం మహబూబాబాద్ పట్టణం లోని వేల్పుల సత్యంనగర్ ఏరియాలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, ఎమ్మెల్సీలు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా 36వార్డులకు సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ పట్టణంలో అప్పటి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలు మీ-సేవాలో ఆరువేల మంది నిరు పేదలు ఆన్‌లైన్ చేసుకున్నారని కాని 200 వందల మందికి మాత్రమే పూర్తి చేసి ఇవ్వడం జరిగిందన్నారు. మిగితా సుమారు 150మందికి ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సి ఉంది. కాని అప్పటి అధికారులు, అధికారపార్టీ నాయకులు సంబంధించిన కాంట్రాక్టు నిర్లక్ష్య ధోరణి వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభ దశలోనే వదిలేయడంతో సగంలో ఆగిపోయి అసంపూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మానుష్యంగా నిలచి ఉన్న డబల్ బెడ్ రూమ్‌లను పూర్తి చేసే విధంగా చర్యలు చీసుకోని త్వరగా నిర్మాణం పూర్తి చేసి ఇండ్లులేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, సీపీఐ(ఎం) పార్టీ టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, పార్టీ నాయకులు మేకల వీరేష్, బానోతు బాబు, భూక్యా శ్రీను, పద్మ ఐలయ్య ఎస్‌కే.మకరంజాన్, బేగం బానోతు సుమన్, ప్రకాష్‌కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓసీ క్లబ్ స్థలాలను వీధి వ్యాపారులకు కేటాయించాలి

- ఓసీ క్లబ్ బస్టాండ్ స్థలాన్ని మున్సిపల్‌కు ఇవ్వండి
- కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న శిథిలమైన ఓసీ క్లబ్ స్థలాలను, ఇందిరా గాంధీ విగ్రహ సెంటర్‌లో తాత్కాలికంగా ఉన్న బస్టాండ్ స్థలాలను పేద వీధి వ్యాపారులకు కేటాయించేందుకుగాను మున్సిపాలిటీకి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్నలు కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు మహబూబాబాద్ పట్టణ నడి మధ్యలో ఉన్న ఆస్థలాలు ఎంతో విలువైనయని, ఆ స్థలాలు అసాంఘిక శక్తులకు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఓసీ క్లబ్ స్థలాన్ని గతంలో కూరగాయల మార్కెట్‌కు కేటాయించాలనిచ ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వగా అనుమతి రాలేదన్నారు. ఇందిరాగాంధీ సెంటర్‌లో ఉన్న స్థలం కూడా అన్యక్రాంతమయ్యే ప్రమాదం ఉందన్నారు. మహబూబాబాద్ పట్టణంలో అనేకమంది వీధి వ్యాపారులు, పేదలు రోడ్లపై సరుకులు పెట్టుకుని అమ్ముకుంటూ పొట్ట పోసుకుంటున్నారన్నారు. వారికి ఆస్థలాలు కేటాయించినట్లయితే ట్రాఫిక్ సమస్య కూడా తీరుతుందన్నారు. అన్నారు ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్‌లు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలి

జిల్లా విద్యాధిశాఖాకారి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



పేద విద్యార్థుల ఉన్నతికి అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశా ఖాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి ఆధ్వర్యంలో సీడ బ్ల్యూసీ చైర్ పర్సన్, సేవ్ గర్ల్ చైల్డ్ 320-ఎఫ్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.నాగవాణి పుట్టినరోజు సందర్భంగా నాగవాణి స్వగ్రామం మాటేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డీఈవో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని, జాగ్రత్తగా చదువుకొని భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాగవాణి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకున్న వాళ్ళు కూడా బాగా వృద్ధి చెందారని తెలిపారు. అమ్మాయిలు దీనిలో తక్కువ కాదని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రభాకర్, ఎసిజీఈ శ్రీరాములు, డిస్ట్రిక్ట్ జీఎస్‌టీ కో-ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పినాకపాణి, తరుణి సభ్యులు శ్రీదేవి, రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, సంజయ్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువులు సిఫారసు మేరకే వినియోగించాలి



నవతెలంగాణ-గార్ల:

యాసంగి వరి రైతులు వరి పంటలలో యాజమాన్య పద్ధ తులు పాటించాలని, కాం ప్లెక్స్ ఎరువులు సిఫారసు మేరకే వినియోగించాలని మండల వ్యవసాయాధికారి కావటి రామారావు అన్నారు. మండ లంలోని సత్యనారాయణపురం గ్రామంలో వరి నాట్లు వేసే వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారులు శనివారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలలో భాస్వరం ఎరువులు కరగలేని స్థితిలో ఉన్నాయని వాటిని కరిగించి మొక్కకు అందుబాటులోకి తీసుకురావడం కొరకు ఫోస్ఫా బాక్టీరియాను ఎకరానికి ఒక లీటర్ ఆఖరి దుక్కిలో వేయాలన్నారు. యాసంగి వరిలో జింక్ లోపం వచ్చి మొక్కలో ఎదుగుదల లోపించే అవకాశం ఉందని కావున జింక్ సల్ఫేట్‌ను ఎకరానికి 10 కేజీలు కాంప్లెక్స్ ఎరువులలో కలపకుండా విడిగా వేసుకోవాలని చెప్పారు. మొక్కలో రోగ నిరోధక శక్తి పెరగడానికి మూరేట్ ఆఫ్ పోటాష్‌ను ఎకరానికి 30 కేజీలు రెండు ధఫాలుగా, యూరియాను 3 సార్లు మొతాదుకు మించకుండా వేయాలని, తొలి దశ లో ఉల్లికోడు, కాండం తొలిసే పురుగు ఆశించకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను వేసుకోవాలని చెప్పారు. మరిన్ని సూచనలు, సాంకేతిక సలహాల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

ఎస్సై రియాజ్‌పాషాకు సన్మానం



నవతెలంగాణ-గార్ల:

ఇటీవల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషాను సేవాలాల్ సేన కమిటీ అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ సాయికుమార్ మాట్లాడుతూ చట్టానికి లోబడి శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌నాయక్, దేవేందర్, శివ, మోతీలాల్, రామారావు, గోపా, సిద్ధార్థ, మాత్రు, సీతారాం, సంపత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కోరం పరామర్శ..

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుగొండ పుల్లయ్య తల్లి ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. ట్రీట్‌మెంట్‌కు సంబంధించి ఎలాంటి అవసరం ఉన్నా ఫోన్ చేయమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు బొమ్మకంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, సాయి, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఓనర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజునాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, కాపురం గ్రామాల టిప్పర్ ఓనర్స్ అండ్ హెల్పర్స్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం టిప్పర్ ఓనర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా రాజునాయక్, ఉపాధ్యక్షుడిగా మేకల ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా మేనం వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా తాళ్ల లక్ష్మన్, కోశాధికారిగా అవిరినేని రమేష్‌రావు, ప్రచార కార్యదర్శిగా శనిగరం రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఇమ్మిడిశెట్టి శ్రీకాంత్, సలహదారులుగా వేముల రాజమల్లయ్య, తుర్పాటి ఎల్లా స్వామి, మామిళ్లపల్లి సుమన్‌రావు, అజ్మీరా రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



'చెరుకూరు హర్షిణి' పాఠశాలపై విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ములుగు



వాజేడు మండలం చెరుకూరు హర్షిణి ప్రైవేట్ పాఠశాలను విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యాలయంలో దిలీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దీకొండ భరత్ మాట్లాడుతూ వాజేడు మండలంలోని చెరుకూరు హర్షిణి ప్రైవేట్ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మౌళిక సదుపాయాలు, అర్హులైన టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు అరకొర విద్యనభ్యసిస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆ పాఠశాలపై విచారణ జరిపించాలని, లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోడి అశోక్, కోరం శేఖర్, రాజుకుమార్ పాల్గొన్నారు.



జర్నలిస్టు సమ్మయ్యగౌడ్‌కు గౌరవడాక్టరేట్ అవార్డు ప్రదానం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

సీనియర్ జర్నలిస్ట్, రచయిత తాళ్లపల్లి వెంకటసమ్మయ్యగౌడ్ రాజధానిలోని సిటీ కల్చర్ సెంటర్ వేదికపై శనివారం అరుదైన గౌరవ డాక్టర్ పురస్కారాన్ని ఏషియన్ వేదిక కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి(న్యూఢిల్లీ)ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆకు రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలానికి చెందిన జర్నలిస్టు సమ్మయ్యగౌడ్ మూడు దశాబ్దాలకు మించి వివిధ పత్రికలకు అంకితభావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతా స్ఫూర్తి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేష కృషి చేశారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందని రమేష్ తెలిపారు. ఆయనకు ఈడాక్టరేట్ అందజేస్తూ అభినందించడం గర్వంగా భావిస్తున్నామని చైర్మన్ ఆకుల రమేష్ తెలిపారు.

వైభవంగా సరస్వతి శోభయాత్ర

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో శనివారం సరస్వతి అమ్మవారి శోభయాత్ర వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శనివారం ఢిల్లీకి చెందిన సరస్వతి అమ్మవారి భక్తులు అనాదిశర్మ వికాస్ కుమార్‌లు సరస్వతి మీద భక్తితో మహాపుణ్యక్షేత్రం కాళేశ్వరం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం అనంతరం కాళేశ్వరం గ్రామానికి చెంది న లలిత గ్రూప్ సభ్యులు అనాది శర్మ వికాస్‌కుమార్‌లకు సన్మానం చేశారు.

ఇందిరమ్మ సర్వేను పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూరు గ్రామంలోని ఇందిరమ్మ సర్వేలో భాగంగా తహసీల్దార్ సత్యనారాయణ స్వామి శనివారం పరిశీలించారు. సర్వేలో పాల్గొని సర్వేకు సంబంధించిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఇందిరమ్మ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి మరియు జూనియర్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు

ఉపాధిహామీ సామాజిక తనిఖీకి కసరత్తు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 16వ సామాజిక తనిఖీ కార్యక్రమానికి కసరత్తు చేస్తున్నట్లుగా ఉపాధిహామీ మండల ఏపీఓ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి31, 2024 వరకు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేయనున్నట్లుగా చెప్పారు. ఇందులో ఉపాధి హామీ, పంచాయతీరాజ్, అటవీశాఖ ఆధ్వర్యంలో ఏడాది కాలంలో సీసీరోడ్లు, కిచన్షెడ్స్, మురికి కాల్వల నిర్మాణం,పూడికతీత, మట్టిరోడ్డు, వన నర్సరీలు, మొక్కలు నాటడం తదితర పనులకు సంబంధించి రూ.7,27,87,0,63 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.ఉపాధిహామీ కార్యాలయంలో సామాజిక తనిఖీ కోసం మస్టర్లు సిద్ధం చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. వీటికి సంబంధించి గ్రామాల వారీగా పత్రాలను సామాజిక తనిఖీ అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు. సామాజిక తనిఖీలో ఎస్ఆర్పీ, డీఆర్పీ, వీఎస్ఓలు తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే ఉపాధిహామీ సామాజిక ప్రజావేదికలో తనిఖీల బృందాలు నివేదికలను ప్రవేపట్టునట్లుగా వివరించారు.

కాళేశ్వరం ఒక్క రోజు ఆదాయం 4లక్షల38వేలు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాసం శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనివారం నవగ్రహ పూజలు 542, కాలసర్పదోష పూజలు 96, స్వామివారి అభిషేకములు 105, అమ్మవారి కుంకుమార్చనలు 41చేసుకున్న భక్తులు. వివిధ పూజలపై ప్రసాదాల అమ్మకం ఒక్కరోజు ద్వారా ఆదాయం సుమారుగా 4,38,000 వచ్చినట్లు దేవస్థానం ఈవో మారుతి, సుపరిండెంట్ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.



మాజీ జెడ్పీటీసీ జన్మదిన వేడుకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మాజీ జెడ్పిటిసి ప్రస్తుత సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆయన స్వగ్రామం కుందురుపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంచుకున్నారు. కార్యక్రమంలో కుదురుపల్లి సర్పంచ్ మాజీ కోటలక్ష్మి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లా సమ్మిరెడ్డి, క్రీడాకారులు అభిమానులు ఆయన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల

అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పెద్దంపల్లి కాంగ్రెస్ నాయకులు చిట్యాల మల్లయ్య-ప్రమీల కూతురు వివాహానికికాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు బండి రవీందర్, పొన్నం సాంబయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, రాఘవరెడ్డిపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు,బొనగిరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌షాపును తొలగించాలి :ఏబీవీపీ

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ పాఠశాలల బాలికల వసతిగహాల సమీపంలో ఉన్న వైన్ షాపులను బెల్టు షాపులను వెంటనే తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నగర కార్యదర్శి బుర్ర అభిజ్ఞ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల వెళ్లే దారిలో ఉన్న వైన్స్ షాప్ కారణంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అతి దగ్గరలోనే కేజీబీవీ బాలికల విద్యాలయానికి దగ్గర్లోనే ఉన్న కారణంగా విద్యార్థులు మహిళలు రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. వెంటనే ఊరి చివరకు మద్యం షాపును తరలించాలని లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలుపుకొని విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రోహిత్ ,దీక్షిత్,అజయ్,శివ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి



ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హార్‌రావు

కేంద్ర ఆర్థికమంత్రిగా, భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.శనివారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయన్నారు. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్ల వాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు.

గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ గొప్ప రాజ నీతిజ్ఞుడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ కొనియాడారు. శనివారం కళాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత మాజీ ప్రధాని ఆర్థికవేత్త, దా ం ్ న ి క ి ం డ ి ం, అపరచాణక్యుడు, నవభారత నిర్మాత అయిన డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రీనివాస్, డాక్టర్ ఈ మాధవి, శాఖమూరి రవీందర్, వంగపల్లి పరశు రాములు, కే మున్నయ్య ,జి రమేష్, సిహెచ్ రాజేందర్, సల్లం రమ్య, ఎం శ్రీధర్, బి వెంకటయ్య, శివకష్ణ, భాగ్యలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆర్థిక సంస్కరణ నిపుణుడు మన్మోహన్‌సింగ్

మహదేవ్‌పూర్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మడక మధు



మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక సంస్కరణ నిపుణుడని, ఆయన సేవలు దేశ ప్రజలకు మరువలేనివనిమహదేవ్‌పూర్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మడక మధు అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతి పట్ల మధు సంతాపం వ్యక్తం చేశారు.

సమస్యలు తలెత్తినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి

ఏటూరునాగారం ఎస్సై తాజోద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



సమస్యలు తలెత్తినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని, అది పిరికి చర్య అని ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం ఓ మహిళ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్సై అక్కడ చేరుకొని మహిళలు కాపాడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విలేకరులకు విషయాన్ని తెలిపారు. మండల కేంద్రంలోని బెస్తవాడకు చెందిన ఇంద్రారపు సమ్మక్క తన భర్త తిరుమలరావు రెండేండ్ల క్రితం క్యాన్సర్‌తో మృతి చెందగా ఆమె పుట్టిన ఊరిలోనే తల్లిదండ్రుల వద్దనే ఉంటుంది. కాగా ఆస్తి పంపకాల విషయంలో అత్తగారింటికి కొన్ని రోజుల క్రితం సమ్మక్క వచ్చింది. ఈ క్రమంలో సమ్మక్కను తన అత్త సూటిపోటి మాటలతో కించపరుస్తూ హింసిస్తూ ఉండగా మనస్థాపానికి గురై చనిపోవడానికి ప్రయత్నించింది. ఎంఏ సోషియాలజీ వరకు చదువుకొని కూడా ఇంత పిరికిగా ఆలోచించడం సరికాదన్నారు. కుటుంబ సభ్యులను పిలిపించి వారి ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏదైనా సమస్యలు తలెత్తితే నేరుగా పెద్దలకు గానీ స్థానిక పోలీస్‌స్టేషన్ సంప్రదించి సమస్యను పరిష్కరించు కోవాలన్నారు. అత్తారింట్లో ఎలాంటి వేధింపులకు గురిచేసినా ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్‌స్టేషన్ సంప్రదించి ఫిర్యాదు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

డిప్యూటేషన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల ఉప్పసామి

నవతెలంగాణ-ములుగు



కేజీబీవీ పాఠశాలలో డిప్యుటేషన్ అనాలోచిత నిర్ణయమని, డిప్యూటేషన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల ఉప్పసామి అన్నారు. ములుగు జిల్లాలో కేజీబీవీలలో మండల ఉపాధ్యాయులను విద్యాధికారులు ఇచ్చిన డిప్యూటేషన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని టిపిటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పాల ఉప్పసామి కోరారు. కేజీబీవీ పాఠశాలలకు ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపడం అనాలోచితమైన నిర్ణయమన్నారు. 20రోజులుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు క్రమబద్ధీకరించి, కనీస వేతనం చెల్లించాలని నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని చర్చలకు పిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసి సమ్మె విరమింప చెయ్యాల్సింది పోయి వారి స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించడం చాలా దారుణం అన్నారు. ఈ చర్య వలన అటు ప్రభుత్వపాఠశాలలో, ఇటు కేజీబీవీ పాఠశాలలో విద్యా వ్యవస్థ కుంటుపడి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి సమ్మె విరమింపచెయ్యాని, జిల్లా విద్యాధికారులు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జి.రాందేవ్, పి.రఘురాం, వి.శ్యాంసుందర్ ,పి సమ్మయ్య ములుగు మండల అధ్యక్షులు వైనాల స్వామి, ప్రధాన కార్యదర్శి బి.రమేష్ ,బి.గోపి తదితరులు పాల్గొన్నారు.

స్నీఫర్ డాగ్‌తో ముమ్మర తనిఖీలు

సీసీ కెమెరాలతో నిత్యం నిఘా

ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ స్నీఫర్ డాగ్‌తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రహదారిపై వచ్చే వాహనాలను బస్టాండ్ ప్రాంతంలోని ప్రజల లగేజ్ బ్యాగులను బస్సుల్లో కూర్చున్న ప్రయాణికుల వద్ద ఉన్న సామాన్లను ముమ్మరంగా తనిఖీ చేశారు.కిరాణం ఇతర షాపులోకి వెళ్లి అందులో ఉన్న సామాన్లు అన్నింటిని స్నీఫర్ డాగ్‌తో తనిఖీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరీష్ స్థానిక సీఐ శ్రీనివాస్ల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్‌ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు.ఈ డాగ్ పూర్తిగా పోలీసుల శిక్షణతో ఉంటుందన్నారు.సిసి కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. రానున్న నూతన సంవత్సర వేడుకలను ప్రజలు యువత ప్రశాంతంగా జరుపుకోవాలన్నదే పోలీసుల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్. సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

వర్ధక సంఘం పూర్తి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం




మండలంలోని చెల్పూర్ శ్రీశ్రీనివాస వర్తక సంఘం పూర్తి కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు అయితు రమేష్ తెలిపారు. అధ్యక్షులుగా కిరణ్..వ్యవస్థాపక అధ్యక్షులుగా అయితు రమేష్, స్టీరింగ్ కమిటీ- గౌరవ అధ్యక్షులుగా గండ్ర సత్యనారాయణరెడ్డి, అడ్డూరి శ్రీధర్‌రావు, సూర సంతోష్, బొడిగ చంద్రమౌళి, బోళ్ల పరశురాములు, ముప్పిడోజు రమేష్, ములుకనూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నానబోయిన అశోక్, కోశాధికారి పాత రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ముప్పిడోజు రాజు, అడ్డగుడి రాజేందర్, ఆవుల శంకర్, కాతారాశి సంతోష్, సహాయ కార్యదర్శులు పట్టెం భద్రయ్య, కందారపు హగ్రీవచారి ఉపాధ్యక్షులు ముదరుకొల్లా రమేష్, ముప్పిడోజు శ్రీనివాస్, పెండల రఘుపతి, దుంప నరసయ్య, వేముల భాస్కర్, గడి రాజు, ఎడ్ల శీను, చక్రపు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల మధుకర్, మర్రి పోషమల్లు, అట్కాపురం వీరాచారి.ముఖ్య సలహాదారులు తాటిపల్లి రాజు, అకినపల్లి కృష్ణంరాజు, వేముల రఘు, మొకిరాల తిరుపతిరావు, అందె రమేష్, రెంటాల రమేష్, లింగంపల్లి నర్సింగారావు, ముదురుకోళ్ల విద్యాసాగర్, అన్నం భాస్కర్‌రావు, ప్రచార కార్యదర్శులుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీ తదితరులను ఎన్నుకున్నారు.

మన్మోహన్‌సింగ్ మృతి దేశానికే తీరనిలోటు

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్‌కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్‌కుమార్ ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ 10ఏళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారని, అంతకుముందు ఆర్బీఐ గవర్నర్గా వ్యవహరించారని అన్నారు. ఆయన చేసిన సంస్కరణ వల్లనే దేశం ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు.



మృతి చెందిన ఉద్యోగులకు ఐటిడిఏ పిఓ నివాళులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఐటీడీఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కనక భీమావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అటెండర్ లక్ష్మీ ఈ నెల 25న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో శనివారం ఐటిడిఏ పిఓ చిత్రమిశ్ర సెక్టరల్ అధికారులతో కలిసి ఏపీవో, అటెండర్ చిత్రపటాలను సమావేశం గదిలో ఏర్పాటు చేయించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పోచం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, తహసీల్దార్ జగదీశ్వర్, అకౌంట్స్ అసిస్టెంట్ అధికారి సంతోష్, ఏటీడీఓ దేశిరామ్‌తో పాటు శాఖలవారీగా మేనేజర్లు అధికారులు సిబ్బంది వారికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.



డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోను మాట్లాడవద్దు,మద్యం సేవించరాదని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాకారం గ్రామ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ లో లారీ డ్రైవర్స్, ఓనర్స్‌ల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ తప్పక ఉండాలని, ఉచిత న్యాయం ఎలా పొందాలో ఎవరికీ ఉచిత న్యాయం వర్తిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, డిఎల్ఎస్ఏ. సిబ్బంది, లారీ ఓనర్స్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

'గొర్రెపాటి' మృతికి సంతాపం

నవతెలంగాణ-ములుగు

సుధీర్ఘరాజకీయ ప్రస్థానం కలిగి నలభై ఏళ్లుగా హక్కుల ఉద్యమంలో భాగస్వామిగా ఉన్న మానవహక్కుల వేదిక వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణా రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు శనివారం ఉదయం నిజామాబాద్‌లో మరణించారు. ఆయన మృతికి మానవహక్కుల వేదిక తీవ్ర సంతాపాన్ని తెలుపుతుందనీ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటిస్తుందనీ మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు అద్దునూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వనపాకల దిలీప్ లు అన్నారు.సుధీర్ఘకాలం బడుగు బలహీనుల ప్రశ్నించే గొంతుక మాధవ రావుదనీ, వృత్తిరీత్యా న్యాయవాది అయిన మాధవరావు మానవహక్కుల రక్షణ కోసం పేదల పక్షాన నిలబడి పోరాడారని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి హరికృష్ణ సంతాపం తెలిపారు.

ఏసీబీ వలన చిక్కుతున్న రెవెన్యూ ఉద్యోగులు

గతంలో మహాదేవపూర్‌లో చేసిన వారే నలుగురు

నవతెలంగాణ-మహదేవపూర్

ఏసీబీలో చిక్కుకున్న మహాదేవపూర్ రెవెన్యూ అధికారులు పూర్తి వివరాలకు వెళ్తే.. గతంలో మహాదేవపూర్‌లో పని చేసిన డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ 2018లో మహాదేవపూర్‌లో పని చేస్తూ కాటారం ఇన్చార్జి ఎమ్మార్వో పని చేస్తూ సస్పెండ్ అయి తాజాగా శనివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఏసీబీకి చిక్కారు. 2019సంవత్సరంలో మహదేవ్పూర్ మండలంలో పని చేసిన ఆర్ఐ కష్ణ, వీఆర్వో కిష్టయ్య మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన ఉదయ్ అనే రైతు వద్ద రూ.15000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. 2023లో ఎమ్మార్వోగా పని చేసిన మాధవి కమలాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్‌గా పని చేస్తూ రైతు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కి సస్పెండ్ అయ్యారు. ప్రభుత్వ శాఖలో ఉద్యోగులు పని చేస్తున్నప్పటికీ కేవలం రెవెన్యూ పోలీస్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులే ఎక్కువ శాతం లంచాలు తీసుకొని ఏసిబి చిక్కుతుండటం చర్చనీయాంశమవుతుంది. మిగతా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకోవడం లేదంటే ఈ రెండు డిపార్ట్మెంట్లు మాత్రం బలవంతంగా ముక్కు పిండి వసూలు చేస్తూ పనులు చేయకుండా కాళ్లు చెప్పులు అరిగేలా తిప్పుకోవడంతో పాటు ఇబ్బంది పెట్టడంతో విసుగు చెంది బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తూ అక్రమార్కులను పట్టిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమువుతుంది.

ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-ములుగు

ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి బోడ కిషన్ కళా బృందం శనివారం ములుగు మండలం జాకారం, అబ్బపూర్ గ్రామంలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు.

మహబూబాబాద్

పులి సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎఫ్ఆర్‌వో వజహత్

నవతెలంగాణ-కొత్తగూడ



గత కొన్ని రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనీ అటవీ ప్రాంతాలలో కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో అటవీశాఖ వారు తిమ్మాపురం, ఆదిలక్ష్మీపురం, ఎంచగూడెం, కోనాపూర్, ఓటాయి, సాదిరెడ్డిపల్లి అటవీ ప్రాంతాల్లో డీఆర్‌వో కరుణ, సెక్షన్ ఆఫీసర్లు రాజేష్, పద్మారావు లతో కలిసి పులి కదలికలపై క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈసందర్భంగా ఎఫ్ఆర్ఓ వజహత్ మాట్లా డుతూ పులి రాత్రి వేళల్లో తెల్లవారు ఝామున సంచరించే అవకాశం ఉన్నందున, నాలుగు కాళ్ల జంతువులనే ఎక్కువగా ఆహారంగా తీసుకుంటుందని, అందువల్ల పులి సంచరించే ప్రాంతాల్లో ప్రజలు రాత్రివేళల్లో ఆరు బయట సంచరించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పులి సంచరించిన గ్రామాల అటవీ ప్రాంతం, పరిసర గ్రామాల్లో అధికారులు విస్తృతంగా పర్యటించి వాటి పాద ముద్రలు పరిశీలిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారికి జాగ్రత్తలు చేపట్టాలని పులి తిరిగినటువంటి ఆనవాళ్లు గాని, పులి కనబడిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందిం చాలన్నారు. ఈకార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు బిక్కు, ఉదయ్, వేణుగోపాల్, సతీష్, అనిమల్ ట్రాకర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే రెమ్యూనరేషన్ ఇవ్వాలి

ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-గూడూరు



సమగ్ర ఇంటింటి సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్, డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పించాలని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామికి వినతి పత్రం టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ అధ్యక్షులు ఈకది నారాయణ, ప్రధానకార్యదర్శి గండి ఉదయ్‌కిరణ్, ఊకె శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్వాడ గ్రామం గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో దాత వాసం ఆనంద్ కుమార్, న్యాయవాది విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మహబూబాబాద్ జిల్లా గౌరవ సీనియర్ న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగిపోయి సమ సమాజ స్థాపన కోసం విద్య క్రియశీల పాత్ర పోషించిందని, విద్య ద్వారానే అన్ని వర్గాలలో మార్పు వస్తుందని, విద్యకు దూరంగా ఉన్నటువంటి సమాజాలు అంతరించిపోయే దశలలో ఉన్నాయని, ముఖ్యంగా మారుమూల ఏజెన్సీ ఆదివాసి గిరిజన విద్యార్థులు చదువులో రాణించి మీ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వాసం సారంగపాణి, గ్రామ పటేల్, రేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సంధ్య - సూర్యనారాయణ, గ్రామ పెద్దలు వాసం వీరస్వామి, కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు ఈసం రమేష్, యూత్ సభ్యులు మహేష్ అధ్యాపకులు శ్యామల, లాలు, సూర్యనారాయణ, రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్ల బెల్లం పట్టివేత..

కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి మూలమలుపు వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మహబూబాబాద్ మండలం సీతలతండాకు చెందిన భూక్య వీరన్న, బానోతు లింగమూర్తి అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నల్ల బెల్లం రవాణా చేస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.పట్టుబడిన వ్యక్తులను విచారించగా నల్ల బెల్లాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా నుండి రైలు మార్గం ద్వారా 8 బస్తాలు, సుమారు రెండు క్వింటాళ్ళ 40 కేజీల నల్ల బెల్లం, ఐదు కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నల్ల బెల్లం, పటిక విలువ సుమారుగా రూ.96,500 ఉంటుందని చెప్పారు.

మామిడి తోటలలో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి

ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మరియన్న

నవతెలంగాణ-బయ్యారం:



మామిడి తోటలు సాగు చేసే రైతులు మామిడి తోటలలో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి మరియన్న అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలోని మామిడి తోటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సాగులో వున్న ఆయిల్ ఫామ్, మిరప, మామిడి, కూరగాయ తోటలు, పంటలలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎజె. శాంతి ప్రియదర్శిని, కార్యాలయ అధికారి ఆర్.శ్రీనివాసరావు, రైతులు ఏలూరి నరసింహరావు, ఆలె భిక్షం, ధరావత్ శ్రీనివాస్, ధరావత్ ఉమ, వెంకటేశ్వర్లు, యాకన్న బిందు సేద్య అధికారులు ఎం.అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



దేశ ఆర్థిక వ్యవస్థ దశ మార్చి అగ్రదేశాల సరసన భారత్‌ను నిలబెట్టిన ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని శ్రీవివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. మండల ంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శనివారం భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. . ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాములుపై దాడిని ఖండించాలి

నవతెలంగాణ-గార్ల:

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములుపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని ఖండించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాపావత్ యాదగిరి నాయక్, గుగులోత్ బాలాజీ నాయక్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తుక్కుగూడ పాఠశాలలో డిసెంబర్ 21వ తేదీన విద్యార్థులను లెక్కలు అడిగిన సందర్భాన సరిగ్గా అప్పచెప్పనందుకు విద్యార్థిని పక్కకు నిలబెట్టిన కారణంగా కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే దుష్ప్రచారం చేసి, దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 23 వ తేదీన కొంత మందిని సమీకరించి దాడి చేశారని, క్షమాపణ చెప్పినా వినకుండా అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాములు వారి కాళ్లకు గురువు చేత మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఈఘటనను సుమోటోగా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిర్లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

నవతెలంగాణ-చెన్నారావుపేట:



నిర్లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే సాగుతుందని జల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజుయాదవ్ అన్నారు. మండలం లోని జల్లి గ్రామంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మండల అధికారులు సర్వే పనులను నిర్లక్ష్యం చేస్తూ గ్రామ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో సొంత స్థలం ఉన్న పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి మొదటి సంవత్సరంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పనులను సకాలంలో పూర్తి చేసేవిధంగా వరంగల్ కలెక్టర్ సత్యా శారద చెన్నారావుపేట మండల అధికారులను ఆదేశించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ కోరారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:



మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు

పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యలు శనివారం తిలకించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో హ్యాండ్ బాల్ ఆటను క్రీడాకారులతో కలిసి ఆడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వివిధ క్రీడాంశాలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఇతర అధికారులు, కోచ్‌లు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు: సీపీఐ

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం రైల్వే స్టేషన్ నుండి వరంగల్ చౌరస్తా వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో కులమతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్న మతోన్మాదులు దేశద్రోహులన్నారు. సమసమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయమని, అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్నారన్నారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తుందని ఈవంద సంవత్సరాలలో పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిందన్నారు. అంతేకాకుండా భారతదేశ స్వాతంత్రం కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని నిలువ నీడలేని ఎంతోమంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించా రన్నారు. సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషుమియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, ఓర్సు రాజు, ఎండీ.అక్బర్, మేడిది అశోక్, తాళ్లపల్లి జాన్ పాల్, పరికరాల రమేష్, జన్ను రవి, ఆరె రాజు, శరత్, మస్క సుధీర్, చింత కింది కుమారస్వామి, అయిత యాకుబ్, పాలక కవిత, గోవర్ధనా చారి, తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి

గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

వ్యకాస వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట



భూమి లేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని వ్యకాస కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని పేదలకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీనిచ్చిందని, తీరా అమలు చేయడానికి ఉపాధి హామీ పథకం పనిదినాలను కొలమానంగా పరిగణంలోకి తీసుకోవడం సమంజసం కాదన్నారు. భూమి లేని పేదలకు రూ.12 వేలు ఇస్తామని చెబితే నమ్మి కాంగ్రెస్‌ను ఎన్నికల్లో గెలిపించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి భిన్నంగా అమలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని విమర్శించారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేద కుటుంబానికి రూ.12 వేలు బేషరత్తుగా ఇవ్వాలన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ భూమి లేని కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయన్నారు. జీవన మనుగడ కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి చితికిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పకతప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారపు లక్ష్మీ, బస్కే మొగిలి, పెండ్యాల సారయ్య రైతు సంఘం నాయకులు ఎస్‌కే.అన్వర్, మంకాల శ్రీనివాస్, వంగర వనాచారి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ పాత్రికేయుడు రాజులపాటి మురళి-శ్వృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. నెక్కొండ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంఘని సూరయ్య, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ సర్పంచ్ లావుడ్య హరికిషన్, నెక్కొండ సొసైటీ వైస్ చైర్మన్ మెండే వెంకన్న, మాతంగి రాజు, కర్ర బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ పాషా, మాజీ సర్పంచ్‌లు బాధావత్ స్వరూప రవి, బక్కి కుమారస్వామి, కీర్తి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

రవి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీలోని 1వ వార్డు పరిధి కృష్ణ మందిరం సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకుడు రాంపల్లి రవి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లు తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు శనివారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి రవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఎడ్ల వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శనివారం స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్ మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవ తో లయన్స్ క్లబ్ హన్మకొండకి చెందిన దాత యర్రంరెడ్డి మహేందర్‌రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమ్మెట వేంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెటీరియల్ ఇచ్చినందుకు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ హన్మకొండ భాద్యులు రేపూరి రమణారెడ్డి, సుభాష్ ఉపాధ్యాయులు వేంకటేశ్వర్లు, ఎస్.సైదుల్‌రెడ్డి, బి.శ్యాంప్రసాద్, ఎం. శ్రీనాథ్, బి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జంతు వధశాలకు వేలం నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో గల స్లాటర్ హౌజ్ ల నిర్వహణకు బహిరంగ వేలం ద్వారా అర్హులను ఎంపిక చేసినట్లు అదనపు కమిషనర్ జోనా తెలిపారు.ఈ సందర్భంగా శనివారం అదనపు కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా 3 జంతు వధ శాల లకు చెందిన ఎంపికలు జరిపినట్లు ఈ గడువు 1 జనవరి 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి వర్తిస్తుందని, వరంగల్ జంతు వధ శాలకు సంబంధించి 8 మంది వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 53 వేలకు జి.సత్యనారాయణ, హన్మకొండ జంతువధ శాలకు సంబంధించి ముగ్గురు వ్యక్తులు వేలంలో పాల్గొనగా రూ.7 లక్షల 8 వేలకు సయ్యద్ జహంగీర్, ఖాజీపేట జంతు వధ శాలకు సంబంధించి ఇద్దరు వ్యక్తులు వేలం లో పోటీ పడగా రూ.2 లక్షల 16 వేల కు మహమ్మద్ సర్వర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం హెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్‌రావు, సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, సుపరింటెండెంట్ దేవేందర్, జూనియర్ అసిస్టెంట్ స్వర్ణన్ రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రం లో శనివారం పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి మన్మోహన్ సింగ్ ఎన్నో సేవలు అందించారని ఆయన లేని లోటు దేశానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మాజీ ఎంపీటీసీ మహేంద్ర, నాయకులు సర్వర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహసభను విజయవంతం చేయాలి


నవతెలంగాణ-పర్వతగిరి



ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ సాధించుటకై ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. వర్గీకరణ కోసం ఫిబ్రవరిలో 3 జరిగే మాదిగ, మాదిగ ఉపకులాలందరూ లక్ష డప్పులు వెయ్యి గొంతులు అనే నినాదంతో ప్రతి ఒక్క సాంస్కృతిక కళాకారులందరూ డప్పును చేత పట్టుకొని ప్రపంచమే మాదిగల దిక్కు చూసే విధంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, చిన్నపాక శ్రీనివాస్, జంగిలి భాస్కర్, జిల్లా ధర్మయ్య, దబ్బెట నరసయ్య, మాసారి యాకూబ్, జిల్లా కనకయ్య, జీడి గట్టయ్య, బోట్ల కనకరాజు, బొట్ల మధు, భాస్కర్, తాళ్ల రమేష్, గారే జయరాజు, వర్ధన్నపేట ఇన్‌ఛార్జ్ దబ్బేట యాలాద్రి, డెక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పోలీస్ శాఖలో పదోన్నతి బాధ్యత మరింత పెంచుతుందని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. శనివారం పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పోలీసులు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మర్యాదపూర్వకపుగా వరంగల్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తు పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ పాదోన్నతి పొంది జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ వారిని అభినందించారు.



సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంజెపీ విద్యార్థులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

సీఎం కప్ రాష్ట్ర స్థాయిలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల క్రీడాకారులు గెలుపొందడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ సమీపంలో ఉన్న ఐనవోలు మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో గెలుపొందడంతో విద్యార్థులను అభినందించారు. ఈ నెల 17వ తేదిన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో జరిగిన జిల్లా స్థాయి ఖో-ఖో ఛాంపియన్ షిప్ లో ఐనవోలు మండలం ద్వితీయ స్థానం సాధిందించింది. జట్టుకు ప్రాతినిధ్యం వహించి మంచి ప్రతిభను చూపించిన ఎంజెపీ ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు కె. గణేష్ 9వ తరగతి, బి.కార్తీక్ 8వ తరగతి, బి హరీష్ పదవ తరగతి ఎం.రుత్విక్ పదవ తరగతి, క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచారు.

ఫైటర్ ట్రూ స్టార్ పురుగు మందుల ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లోని నవత ఆగ్రో కెమికల్స్ ఆధ్వర్యంలో జీఎస్పీ క్రాప్ సైన్స్ లిమిటెడ్ నూతన ఉత్పాదనలను జోనల్ మేనేజర్ జీవన్‌కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక నాశనం కోసం ఫైటర్ అనే మందు ను, తెగుళ్ల నివారణకు ట్రూ స్టార్ అనే మందును లాంచ్ చేయడం జరిగిందన్నారు. ఈమందు బాగా పనిచేస్తుందని, రైతులు దీన్ని తమ పంటలకు ఉపయోగించినట్లయితే, వివిధ కీటకాల బారి నుండి, తెగుళ్ల బారి నుండి పంటలను కాపాడుకొని, అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నవత ఆగ్రో కెమికల్స్ నుండి మహంత్, సరస్వతీ ఆగ్రో కెమికల్స్ నుండి రమేష్, సర్వేశ్వర నుండి అశోక్, దయాకర్, విమల్ రాజు, టీఎం అంజిబాబు, ఎంఎం వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు రామ్‌చరణ్ ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఈనెల 21 వ తేదీ శనివారం ఓసిటిలో జరిగిన జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలలో జల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పోలోజు రామచరణ్ 60 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరి సరళ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు భిక్షపతిలు తెలిపారు. ఈనెల 30,31జనవరి 1వ తేదీలలో హనుమకొండ లోని ఇండోర్ స్టేడియం లో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో విద్యార్థి రామచరణ్ పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర చారి, జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, సుభాష్, పద్మావతి టీచర్లు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ టీకాలు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం మడిపెల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్య అధికారి డాక్టర్ మమత హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో 76 పశువులకుగాను 47 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు, 6 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, గేదెకు కృత్రిమ గర్భధారణ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రులు రావుల రాజు , రామరాజు , భిక్షపతి, పాడి రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలను నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ వేడుకలకు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఎజీపీ బండి శివకుమార్, రాచకొండ రఘు, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, ఎద్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, రామాలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేశ్, సంఘాని వెంకన్న, వడ్డే సంతోష్, వడ్డే సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యాలు సరికావు

17వ డివిజన్ అధ్యక్షుడు దామోదర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎమ్మెల్సీ కవితపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ 17వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్ ఖండించారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కులవృత్తులను ప్రోత్సహించే విధంగా బీసీలకు కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిందన్నారు. బీసీల అభివృద్ధికి అగ్రకుల నాయకత్వం అవసరం లేదని మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎలా పని చేస్తున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని, లేనిఎడల బీసీలంతా ఏకమై భవిష్యత్ కార్యాచరణ రూపొంది ంచుకొని ముందుకు వెళ్తామన్నారు. .

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనారోగ్యంతో మరణించిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ ఆడెపు సాగర్ కుటుంబానికి శనివారం వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున రూ. 25వేల ఆర్థిక సాయాన్ని సాగర్ కుటుంబసభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జక్కుల విజయ్, రామ్ చందర్, బండి రవి, దుర్గా ప్రసాద్, పెరుమళ్ళ మధు, వేణుగోపాల్, ఉమా శంకర్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

